అధ్యక్షా ! ఈ బిల్లు ప్రతిపాదించినదిములో క్రొత్త ఏమిలేదు. [illegible] ఈ అమలులోనున్న చట్టమును సకాలములో expire కాకముందే పొడిగించుటకు అవకాశము లేకపోయినందున మళ్ళీ క్రొత్తగా ఒక బిల్లును ప్రవేశపెట్టవలసిన అవసరము ఏర్పడింది. 1949 సంవత్సరములో Composite State లో Defence of India Rules క్రింద essential articles ను control చేయుటకు [illegible] ఉండేది. యుద్ధము ముగిసినందువల్ల Defence of India Rules ను అమలు జరుపవలసిన పరిస్థితి లేకపోయినందువల్ల కొన్ని అత్యవసరమైన పదార్థములను control చేయుటకు, వాటి యొక్క ధరలను నిర్ణయించుటకు సరఫరా చేయుటకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారము ఉండడానికి, గాను ఒక శాసనము చేయబడినది. ఈ శాసనము [illegible] మాత్రమే చేయబడినా ప్రతిఏటా దానిని పొడిగింపు చేయుచు [illegible] ఉన్నాము. ఆంధ్రప్రభుత్వముకూడా 1954 లోను 1955 లోను దానిని ఒక్కొక్క సంవత్సరము చొప్పున పొడిగింపు చేసింది. [illegible] ఆ చట్టము 26-1-1956 [illegible] నుండే అవకాశము కల్గినది. January 26 లోగా [illegible] బిల్లు ప్రవేశపెట్టవలసిన అవసరమున్నప్పటికి భారతప్రభుత్వము [illegible] ఆ పొడిగింపు జరుగవలసి ఉన్నది. భారతప్రభుత్వము [illegible] వ్రాసిన ఉత్తరములో ఆ అభిప్రాయము [illegible] అలస్యమైనందువల్ల క్రిందటి సమావేశములోనే యీ బిల్లును పొడిగింపు చేసే అవకాశము చిక్కలేదు. [illegible] January 26 లోగా యీ బిల్లు ఆచరణలో [illegible] పూర్తి [illegible] పూర్తి అయినందువల్ల ఇపుడు చట్టము [illegible] లేనందువల్ల పొడిగింపుచేసే అవకాశము చిక్కక దీనిని ఒక బిల్లు రూపముగా ప్రవేశపెట్టవలసిన అవసరము కలిగినది. ఈనాడు

శాసనసభ ఈ బిల్లును ఆమోదించినట్లయితే ఆ శాసనము 26-1-56 నుండి ఆచరణలోనికి వస్తుంది. అదే కాకుండా ఇదివరకు అనేక పదార్థాలకు సంబంధించిన controls ప్రభుత్వము కోరి ఉన్నప్పటికీ ఇప్పుడు రాష్ట్రములోనున్న పరిస్థితులనుబట్టి వెనుకటి చట్టంలో నున్న అన్ని అంశాలనూ కోరకుండా బొగ్గుకు, విద్యుచ్ఛక్తికి సంబంధించినంతవరకు ప్రభుత్వము వాటి ధరవరలను నిర్ణయించే అధికారము, సరఫరా చేసే అధికారము కావాలని యిందులో సూచించడము జరిగింది. అందువలన దీనిలో ఎక్కువగా చర్చ చేయవలసినటువంటి క్రొత్త సమస్యలు లేవు. ఇది మనయొక్క దైనందిన పరిపాలనకు సంబంధించినది కాబట్టి దీనిని త్వరగానే ఆమోదించవలసిందిగా తమద్వారా గౌరవ సభ్యులను అందరినీ కోరుతున్నాను.

Mr. SPEAKER:— Motion moved.

"That the Andhra Essential Articles Control and Requisitioning (Temporary Powers) Bill 1956 be taken into consideration at once"

Sri D. GOPALA RAO:—

Will the Hon. Minister kindly tell us whether the Government are going to control agriculture also in this Bill. In the statement of objects and reasons, it is said that this Bill is intended for control of charcoal, supply and distribution of electrical energy and cement. In the body of the Bill we see control of agriculture also is sought.

The Hon. Sri LATCHANNA :—

అధ్యక్షా! కొన్ని అత్యవసరమైనటువంటి పదార్థాలను ప్రజలకు అందుబాటులోనికి తేవలెననే ఉద్దేశ్యంతో మొట్టమొదటి యుద్ధకాలంలో కొన్ని నిబంధనలు అమలులోనికి వచ్చిన విషయం, మీ కందరకు తెలిసే ఉంటుంది. ఏ యే పదార్థాలయితే ప్రజలకు సక్రమంగా అందుబాటులో లేకుండా వుంటాయని మనం భావిస్తామో, వాటిని Essential articles అనే జాబితాలో చేర్చడం జరుగుతుంది. ఆ జాబితా నుండి ఈ రోజున మన ప్రభుత్వం తీసుకొంటూ ఉన్నది బొగ్గు, విద్యుచ్ఛక్తి. మాత్రమే కాని వ్యవసాయానికి సంబంధించిన పరికరాలు వగైరా ఇనుముతో చేయబడతాయి. ఇనుము వగైరా లన్నీ కూడా Central Subjects. వాటిని గురించి కేంద్రప్రభుత్వం చూడవలసి ఉంది.

Sri D. GOPALA RAO :

Agriculture ను గూడా కంట్రోలుచేస్తారా అని నా ప్రశ్న.

The Hon. Sri G. LATCHANNA :—

Agriculture అనేది ఒక పదార్థం కాదు. Essential articles లోనికి Agriculture రాదు. Agricultural implements, essential articles క్రిందకు

వస్తాయి. అది Central subject. కాని కేవలం agriculture ను essential articles జాబితాలో చేర్చడానికి వీలులేదు. Agriculture ను control చేయుడానికి వేరే శాసనం కావాలి.

Sri Pillalamarri VENKATESWARLU :—

అధ్యక్షా ! ఈ బిల్లులోనున్నటువంటి ముఖ్యమైన సూత్రాలన్నీ కూడా అవసరమైనవి అనే దానిపై ఎవరికి ఏవిధమైన అనుమానాలు లేవు. పరిస్థితులను అనుసరించి ఆ విధంగా వాటిని ఉపయోగించుకోవలసిన అవసరం కూడా ఉన్నది. 1949 లో మొదటి చట్టముగా చేయబడిన తర్వాత 2 సంవత్సరాల కొకసారో సంవత్సరానికి ఒకసారో తడవో దానిని పొడిగిస్తూ వస్తూన్నారు. ఇది దాదాపు 7-8 సంవత్సరాలనుండి మనకు చట్టంగా ఉంటున్నదన్నమాట. అలాంటప్పుడు దానిని ఒక Permanent Legislation గా ఎందుకు అట్టిపెట్టకూడదను అనేటటువంటి అనుమానం కూడా వస్తూంది. ఆ విషయాన్ని ఇంతవరకు ప్రభుత్వం Examine చేసినట్లుగా కనబడలేదు. మామూలు అలవాటుగా సంవత్సర, సంవత్సరానికీ Amending Bill ప్రవేశ పెట్టి ఒక సంవత్సరం వరకు కూడా దీని life ని extend చెయ్యండి అని కోరడం మనం ప్రతి శాసనసభలోనూ చూస్తూనే ఉన్నాము. శాసనముయొక్క life ని extend చెయ్యండి అనే మాటలేకుండాపోతే మన శాసనసభకు చాలాపని తగ్గినట్లే అనిపిస్తుంది. ఏ బిల్లు అయినా తీసుకోండి. జిల్లాబోర్డుల విషయంలోను, డిస్ట్రిక్టు మునిసిపాలిటీల చట్టం అయినా సరే "life ఒక సంవత్సరం వరకు extend చెయ్యండి, రెండు సంవత్సరాలవరకూ extend చెయ్యండి" అంటున్నారు. ఈ రెండు సంవత్సరాల్లోను ఏమి తల్లక్రిందులు అవుతుందని అభిప్రాయపడుతున్నారో, అసలు ఏమి ఊహిస్తున్నారో మాత్రం తెలియదు. అదేవిధంగా దీనినికూడా తీసుకొని వచ్చి పెట్టారు. ఇది అవసరమైనట్టి దానిని ఒక Permanent Legislation క్రింద బాగా ఆలోచించి తీసుకొని వచ్చినట్లయితే బాగుండేది అనే అభిప్రాయం నాకు ఉన్నది. దీనిని ఈ రూల్సు ప్రకారం మరోసంవత్సరం extend చేస్తారు. అంటే అది సంవత్సరకాలం పూర్తి అయిన తర్వాత మళ్ళీ extend చేస్తారా ? అంతటితో ఆగిపోతుందా ? తర్వాత దీని అవసరం పూర్తిగా తీరిపోతుందనుకుంటారా ? అనేటటువంటి విషయాల్లో Explanation లో ఏమీ సమాధానం లేదు. అందువల్ల ఆ విషయం clarify చేయవలసి ఉంటుంది. ఎంతకాలం యిలా extend చెయ్యడం ? Five Year Plan లో మన దేశ economy ని కంట్రోలు చేసుకొనేటప్పుడు దేనిదేనిని control చేసుకోవాలి, ఏం వస్తుందో అని ఈచట్టాన్ని అట్టిపెట్టవలసివస్తున్నాం ! అలాగయితే ఒక Permanent piece of Legislation గా ఒక అయిదు సంవత్సరాలో, ఒక పది సంవత్సరాలో పడేసి అట్టిపెట్టండి. సంవత్సరం సంవత్సరం తీసుకొనివచ్చి ప్రతి అసెంబ్లీలో మనం మార్పునే చర్చిస్తూంటే ప్రతి నిమిషానికీ డబ్బు ఖర్చు అవుతుంది.

తర్వాత Explanation లోను aims and objects లోను యింకొకటి వ్రాసారు. సిమెంటును గురించి "is governed under the notification

under the Act అన్నారు. సిమెంటును కంట్రోలు చేయటం అన్నది ఈ ఆక్టులోని నోటిఫికేషన్ క్రింద govern చేస్తారట. కానీ ఈ Act లో మాత్రం దానిని essential goods క్రింద వ్రాయలేదు. ఎందువల్ల వ్రాయలేదో మాత్రం బోధపడలేదు. ఏదో పూర్వం దానిమీద Government order ఉన్నదికదా? దానిక్రిందనే జరిగిపోతుందంటే ఆ గవర్నమెంటు ఆర్డరుక్రిందనే దీనినికూడా తీసుకొని రావచ్చు. Act యొక్క అవసరమే లేకుండాపోవచ్చు. అలా కాదు. ఈనాడు యేదన్నా ఒక ఆర్టికల్ దాంట్లో మెన్షన్ చేస్తున్నాముఅంటే సిమెంటును యెందుకు దీంట్లో మెన్షన్ చెయ్యకూడదు. అని అడుగుతున్నాను. సిమెంటునుకూడా మెన్షన్ చెయ్యవచ్చును. అంతేకాదు. ఇప్పుడు మనము ప్రాక్టికల్ గాకూడా చూస్తూవున్నాము. బజారుకుపోయి ఇనుపసామానుల అమ్మకముపై ఉన్న నిబంధనలు ఏవిధంగా అమలు జరుగుతున్నాయి అన్న విషయం చూస్తే చాలా బాధకల్గుతుంది. కంట్రోలు ధరలకు ఇనుపసామానులు దొరకడంలేదు. ఈ అమ్మకాలపై ఉన్న నియమాలు ఏమేమో ఎవరికి తెలియవు. దేవుడికికూడా తెలియవు. ఆ పర్మిట్ లేకుండానే రెట్టింపు డబ్బు యిచ్చేటట్లువుంటే షాహుకార్లు తేలికగా అమ్ముతారు. ఈ విధంగా కంట్రోలు సక్రమంగా అమలు జరగడంలేదన్నది, మంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తూన్నాను. ముఖ్యంగా ఇనుప సామానులు Agricultural purpose కు యెక్కువగా వుపయోగపడుతుంటాయి. రేకులు దగ్గరనుంచి అన్నీ అవసరంగానేవున్నవి. వాటన్నిటికీకూడా యీ రోజున పర్మిట్ కావాలని వున్నది. పర్మిట్లు సక్రమంగా అందటంలేదు. రైతులూ గ్రామాల్లోని ప్రజానీకం చాలా యిబ్బందులపాలవుతున్నారు. వారినందరిని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంమీద వుంది. పర్మిట్లుయిచ్చే పద్ధతిని ఖచ్చితంగా అమలు జరిపించాలని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. సిమెంటునుకూడా ఈ బిల్లులో ఉదహరించి సిమెంటు అవసరమైనవారు పర్మిటులకుగాను మద్రాసుకో యెక్కడికో పోయేటట్లు కాకుండా తేలికగా పర్మిట్లు యిచ్చేవిధంగా చూడగోరుతాను. ప్రభుత్వంయొక్క చట్టాలను, షాహుకార్లు యీనాడు వారి పార్టీలోవున్నాకూడా గుర్తించేటట్లు చెయ్యాలని, అందుకు తగిన చర్యలుకూడా తీసుకోవాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అయితే ఈ బిల్లులో బొగ్గు, విద్యుచ్ఛక్తి యెందువల్ల ఉదహరించాలో తెలియడంలేదు. విద్యుచ్ఛక్తిని బ్లాకుమార్కెట్టులో పెట్టకుండా చెయ్యాలి అంటే మంత్రిగారు లేదా చీఫ్ యింజనీయర్ గారు తగిన చర్యలు తీసుకోవాలి. ఇంకెవరు చేస్తారు అన్నవిషయం నాకేమీ బోధపడడంలేదు. విద్యుచ్ఛక్తి ప్రభుత్వంయొక్క కంట్రోలులోనే ఉన్నది. అటువంటి పరిస్థితులలో విద్యుచ్ఛక్తి బ్లాకుమార్కెటుచేయడం ఎట్లాసాధ్యమో బోధపడడంలేదు. Electrical energy బ్లాకుమార్కెట్టుకు పోకుండా కాపాడాలి అనే మొదట్లో తీసుకొనివచ్చిపెట్టారు. తరువాత బొగ్గు విషయంకూడా ఈ బిల్లులో చేర్చారు. అయితే బొగ్గు విషయం ఎందువల్ల చేర్చాలో బోధపడటంలేదు. దీనికి కారణం objects and reasons లో చూచినా అగుపడడంలేదు. అందువల్ల దీనికి కారణమేమో తెలియచేయవలెను అని కోరుతున్నాము. గతంలో కంట్రోల్సు ఏవిధంగా అమలుజరిగాయి అనేవిషయమై మనకు చాలా అనుభవంవుంది. ఆంధ్రదేశంలో మద్రాసు

రాష్ట్రంలో పరిపాలన యేవిధంగా అమలు జరిగింది అనే విషయాన్ని యెవరున్నూ గుర్తించలేదు సరికదా సిగ్గుపడవలసిన పరిస్థితుల్లో నేడుమాత్రం వున్నాయి. ఒకవేళ యేవస్తువుమీదనయినాసరే కంట్రోలు అములుజరిగినమే అవసరంవస్తే యే రకమైన కొరతలు రాకుండా మనం జాగ్రత్త పడవలసిన అవసరం వుందని ప్రభుత్వదృష్టికి తీసుకొని వస్తూవున్నాను. అందువల్ల యీ బిల్లుక్రింద ఉండే రూల్సులో ఇదివరకు వుండిన defects యేమిటి, ఎందువల్ల అన్ని అవకతవకలు జరిగినాయి అనేటటువంటి విషయాలను ప్రభుత్వం ఆలోచించి రూల్సుకు అవసరమైన సవరణలను చెయ్యాలి. లేకపోతే సెంట్రలుగవర్నమెంటుగాని మరెవరుగాని దీనిమీద కంట్రోలు పెట్టినప్పటికి హడావిడిగా కంట్రోలు అమలుజరిపి ప్రజలను నానా యిబ్బందులు పెట్టడం జరుగుతుంది. అందువల్ల యిదంతా ఆలోచించి చక్కగా జాగ్రత్తగా రూల్సును frame చెయ్యవలసివున్నదని ప్రభుత్వదృష్టికి తీసుకొనివస్తున్నాను. మరొక్క విషయమునుమాత్రం చెప్పి ముగిస్తున్నాను. ఇప్పటివరకు అధికారం కాంగ్రెసువారి చేతులలో వుండిపోయింది. వారికి తోచిన విధంగా వారు పరిపాలన సాగిస్తున్నారు. ప్రజలయొక్క కష్టాలు పూర్తిగా తెలుసుకొనేందుకు యెవరికీ అవకాశం లేదు. తెలుసుకొనే మనసు ప్రయత్నం కూడాలేదు. రూల్సు యీనాటికీ కంటిన్యూ చేయడం [illegible] విషయము మఱచిపోవడానికి వీలులేదు. అందుచేత ప్రత్యేకంగా యీనాడు యిదివరకు మాదిరి కాకుండా మంత్రివర్గం ఆఫీసర్లతోపాటు కూర్చొని దీంట్లో వున్నటువంటి సాధకబాధకాలను ఆలోచించి అవసరమైన మార్పులను చేయాలని తెలియచేస్తూ యీ బిల్లును ఒకసంవత్సరము అనేదానికంటె — నేను అభ్యంతరం యివ్వలేదు అనుకోండి — ఏ 5 సంవత్సరాలకో 6 సంవత్సరాలకో ఒకమారు అవసరమైనంతకాలం వుండేటట్లుగా ఒక సవరణ ప్రతిపాదించి అయినసరే — అవసరమైతే [illegible] లేక 4 సంవత్సరములలో, అయిదు సంవత్సరములలో Second Five Year Plan పూర్తి అయ్యేవరకు పెట్టుకొందామా అని అంటారా చెప్పమనండి. ఏదో ఒకపద్ధతి ప్రకారంచేయాలని కోరుతూ యింతటితో సెలవుతీసుకొంటూన్నాను.

Sri Vavilala GOPALAKRISHNAYYA:—

అధ్యక్షా, నేను ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపాలని చెప్పి ఒక amendment ఇచ్చినాను. అది ఆలస్యముగా circulate అయింది.

Mr. SPEAKER:—We are now in the general discussion stage.

Sri Vavilala GOPALAKRISHNAYYA:—అది move చేయవచ్చును.

Mr. SPEAKER:—

I shall consider it later on whether your amendment is in time or not.

THE ANDHRA ESSENTIAL ARTICLES CONTROL AND REQUISITIONING (TEMPORARY POWERS) BILL, 1956

28 th Jan, 1956]

Sri Vavilala Gopalakrishnayya:—
It has been circulated.

Mr. SPEAKER:- Yes.

Vavilala Gopalakrishnayya.—
అందువల్ల మీరు అనుమతి యిస్తే దానిమీద మాట్లాడుదామని అనుకొంటున్నాను.

Mr. SPEAKER:-We are not now at the clauses stage

Vavilala Gopalakrishnayya:— That is alright.

Sri Vavilala Gopalakrishnayya:—

అధ్యక్షా! ఈ బిల్లును మొట్టమొదట డిశంబరు 5 వ తేదీన గజెటులో చాలా చిన్నదిగా publish చేసారు. మరల ఆ బిల్లునే యింకకొంచెము పెద్దదిగా తయారుచేసి జనవరి 19 వ తేదీ గజెటులో publish చేసారు. ఈ రెండింటిలో చాలా తేడా కన్పించుతున్నది. మొట్టమొదట బిల్లు లేదీమాత్రమే మార్చాలని ఉద్దేశించబడినట్లుగా కన్పించుతున్నది; రెండవది చాలా enhanstive గా కన్పించుతున్నది, అందువల్ల దీనిని చాలా వివరంగా పరిశీలన చేయాల్సిన అవసరము ఉన్నది. ఇది ఒకవేళ యుద్ధసమయములో వచ్చిన పరిణామాల్లో తీసుకవచ్చిన బిల్లు అయినప్పటికినీ, ఇది జీవిత మొత్తానికి సంబంధించినది. ఇవాళ యుద్ధము లేకపోయిన పరిస్థితులలో వస్తువులను కొనే విషయములో అన్నీ విషయములలో ప్రభుత్వము చేతుల్లో కంట్రోలు ఉన్నవాటికికూడా, వాళ్ల చేతుల్లో కంట్రోలు లేకపోతుంది అనేదిమాత్రం వివరంగా చెబుతాను. ఇంతకుముందు వెంకటేశ్వర్లుగారు ఇనుము గురించి చెప్పారు.

జిల్లాబోర్డుల భవనాలు వగైరా కట్టుటకు ఇనుముకొఱకు గవర్నమెంటుకు దరఖాస్తు పెట్టమని కలెక్టరుగారు అంటారు. కలెక్టరుకు ప్లానింగుద్వారా apply చేస్తే అది జిల్లాబోర్డులకువెళ్లి, allot చేసామని చెప్పి జవాబువస్తుంది. అంతేగాని ఎవరు allot చేసారో వట్టుకు తెలియదు. కనుక ఇనుము కంట్రోలు చేయడము అనేదే వాళ్ల చేతులకు ఇచ్చి, మిగిలినవి తమచేతుల్లోనే ఉన్నట్లయితే ఇది, కంట్రోలు చేయడానికి అవకాశము వచ్చేది.

ఇవ్వాళటి రోజున ఆంధ్రదేశములో సిమెంటుకట్ట రు 4--0--0 లు కన్నా ఎక్కువలేదు. కాని కొనుక్కోవడానికి పోతే రు 6--8--0 లు పెట్టినా ఎక్కడా దొరకదు. అందువల్ల ఈరోజున మొట్టమొదట ప్లానింగులో సిమెంటుతో కట్టమన్న భవనాలు అన్నికూడా మార్చివేస్తున్నారు. మీరు సిమెంటు బ్లాక్‌మార్కెటులో కొనలేరు. వేసిన

అంచనాలు దానికి అన్వయము కావడములేదు కాబట్టి [illegible] ఎక్కడ అయినా దొరికితే దానితో కట్టమని చెబుతున్నారు. అన్యాయంగా సిమెంటుతోనే భవనాలు కట్టాలంటే వీలులేకుండా ఉన్నది. సిమెంటు లేకుండా భవనాలు కట్టడానికి వీలులేకుండా ఉన్నది. ఒకవేళ గోడలవరకు సిమెంటు లేకుండా [illegible] (సున్నం) [illegible] చేసేమో కాని భవనం పైభాగంలో సిమెంటుతో [illegible] control articals లో లేదు. మంత్రిగారు ఒక్క పర్యాయము control articals యొక్క list [illegible] నట్లయితే మేము తెలుసుకునే వాళ్లము. ఇంతవరకు ఎక్కడా ఆ list [illegible]. ఒక్క పర్యాయము మంత్రిగారు దానిని చదివినా [illegible] తెలుసుకొని, నేను [illegible] తరువాత మాట్లాడుతాను.

MR. SPEAKER. What I understand is, there is already a notification in respect of cement. This Bill gives power to the Govt. to issue a notification in respect of any article which they consider essential, Under the old Act they have already issued a notification. That is what I find from the Statement of Objects and Reasons to the Bill So I do not think your amendment is necessary, Of course we shall consider it later on.

Sri Vavilale Gopala Krishanayya. [illegible] announce చేసారో చెబితే బాగుంటుంది. ఆ notification ఎప్పుడు ఎక్కడ [illegible] రాదు.

The Hon. Sri G. Latchanna:

అధ్యక్షా! ప్రస్తుతం సభ్యులెదుట charcoal, electrical energy కి సంబంధించిన బిల్లు చర్చకు ఉన్నది. సిమెంటు కంట్రోలు కేంద్రప్రభుత్వమునకు సంబంధించినది. ఏ పదార్థమైనా control చేయడం అవసరమనుకుంటే కేంద్రప్రభుత్వము 1951 Section 18(y) ప్రకారం గా దానిని notify చేసి దానిని కంట్రోలు చేసే అధికారము రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చింది. ఆ అధికారాన్ని పురస్కరించుకొని సిమెంటుకు సంబంధించినంతవరకు ఇప్పుడు నేను ప్రవేశపెట్టిన చట్టం ఎప్పుడు అయితే 26 వ తేదీన పూర్తి అవుతున్నదో ఆరోజున notify చేసి. ఆ కంట్రోలులో నే [illegible] ప్రభుత్వము సాగిస్తూ ఉన్నది. కాని ఆ కంట్రోలు [illegible] అధికారము ప్రభుత్వము ఇవ్వలేదు.

Mr. Speaker:—

This Bill is to have reprospective effect. **It is deemed to have come into force on the 26 January.**

THE ANDHRA ESSENTIAL ARTICLES CONTROL AND REQUISITIONING (TEMPORARY POWERS) BILL 1956

28th Jan 1956

Sri Vavilala Gopalakrishnayya:—

ఈ బిల్లులో కొన్నింటికి ఉదాహరణలు ఇస్తున్నారు. కొన్ని ఇదివరకే ఉన్నా యంటున్నారు. executiveగా, మొత్తముగా దేశములో ఇవాళీరోజున ఉన్న పరిస్థితుల్లో గవసరమునుబట్టి. ఇంతకు ముందు శ్రీ గోపాలరావుగారు మనవి చేసినట్లు, agricultural commodityకి సంబంధించిన ఇనుము వగైరాలు ఉన్నాయి. అంటున్నారు. వాటన్నింటికి కావలసిన పరిస్థితులు కొన్నివున్నాయి వాటినన్నింటిని సమగ్రంగా ఆలోచించాలి. retraspective effect అంటున్నారు. అది ఈరోజున వచ్చినప్పటికని, రెండురోజులు ఆలస్యముగా వచ్చినప్పటికీని నష్టములేదు.

The Hon Sri G. Latchanna:—

అధ్యక్షా, ఇప్పుడు ఈబిల్లు pass అయి అమలులోకి వచ్చినప్పుడు సిమెంటు కంట్రోలు అమలులోకి వస్తుందనే అవకాశము సిమెంటుకు సంబంధించినంతవరకు లేదు. సిమెంటు కేంద్రప్రభుత్వమునకు సంబంధించిన subject. కేంద్ర ప్రభుత్వము 1951లో సిమెంటు కంట్రోలుకు సంబంధించి ఒక Act ను pass చేసి ఉన్నారు. అందులో 18వ Section ప్రకారంగా ఏ రాష్ట్ర ప్రభుత్వముఅయినా సిమెంటును కంట్రోలు చేయడానికి అధికారం ఇచ్చిఉన్నారు. మనకు ఇదివరకు ఉన్నటువంటి చట్టము ద్వారానే ఈ సిమెంటు కంట్రోలుఅనేది జరుగుతూఉన్నది. అందువల్ల 1957 వ Act యొక్క 18 వ section ఉపయోగించవలసిన అవసరము మన ప్రభుత్వానికి లేకపోయింది. ఇదివరకు ఉన్నచట్టము జనవరి 26 వ తేదీతో పూర్తిఅవుతుందని తెలుసుకొని సిమెంటును కంట్రోలు చేయడానికి executive order ద్వారానే, ఈ చట్టమువల్ల అవకాశము ఉన్నదనేది ప్రభుత్వము గుర్తించి Bill pass అయ్యేవరకు ఆగకుండానే మొన్న 26వ తేదీన మన ప్రభుత్వం ఒక G. O. జారీచేసి సిమెంటును అదివరకే కంట్రోలు లోనే ఉంచి ఉన్నది. ఇప్పుడు కొత్తగా ఉంచవలసిన పరిస్థితుల్లా సిమెంటు లేదు.

Sri Vavilala Gopalakrishnayya:—

మంత్రిగారు సెలవిచ్చినట్లు ఇదివరకు మనకు అనుమానము ఉండి ప్రత్యేకంగా announcement కూడా ఇచ్చాము. అందువల్ల ఇప్పుడు దానిని గురించి ఆలోచించవలసిన విషయము దానికికావలసిన ప్రాతిపదిక ఉన్నదని వారు అంటున్నారు. ఆ ప్రాతిపదికకూడా దాంట్లో ఇచ్చినటువంటి statutary గానే పెడదాము; కాని G. O. ప్రకారంగా executive order ఎందుకుఇవ్వాలి. legislative orderఇచ్చినట్లయితే సరిపోతుంది వారు ఆవిధంగా ఎందుకు చేయకూడదు అనేది నా point. అందువల్ల దీనిని సెలక్టు కమిటీకి పంపించవలసిన అవసరము ఉన్నదని నేను మనవి చేస్తున్నాను.

MR. SPEAKER: I think I can put the motion to the vote of the House.

SRI D. GOPALA RAO· Mr. Speaker. there is a specific clause in the Bill which deals with the control of agriculture. The Hon. Minister was saying that this is not going to be a controlled commodity. But does he give the assurance that he is not going to press for this clause,

Mr. SPEAKER: Clause 7 (a) says:

'for prohibiting, restricting or otherwise controlling the cultivation of specified crops;'

That is different, Mr. Gopala Rao, It deals with crop. Government may pass an order that such and such a crop should, be raised and not other crosp That clause does not deal with agricultural implements including iron implements

SRI D. GOPALA RAO: In the Statement of Objects and Reasons to this Bill it is said that it is only with respect to charcoal, cement and electricity that Government wish to control, But clause 7 controls agricultural crops also. The Hon. Minister was telling that he was not going to include agricultural crops in this Bill.

Mr, SPEAKER: As I understand it, it is crop planning that is sought to be included. It has nothing to do with iron implements. They can do it. Do you object to it?

SRI D, GOPALA RAO: Yes Sir,

MR, SPEAKER:- We shall deal with it when the clause comes up for discussion,

MR, SPEAKER; The question is:

"That the Andhra Essential Articles Control and Requisitioning (Temporary Powers) Bill, 1956, be taken in to consideration."

The motion was carried,

MR. SPEAKER: We shall now take up clause by clause for discussion,

THE ANDHRA ESSENTIAL ARTICAL CONTROL AND REQUISITIONING (TEMPORARY POWERS) BILL 1956

28th Jan 1956]

Sri Vavilala Gopalakrishnayya:—

General discussion నుంచి ఇంకో stage కి పోయేటప్పుడు సెలక్టు కమిటీకి పంపింపడముఅనేది అవసరం.

Mr. Speaker:-There was no motion for referring the Bill to the Select Committee. No motion has been sent to me.

Sri Vavilala Gopalakrishnayya.— ఉన్నది

Mr. Speaker:- No motion was sent to me.

Sri Vavilala Gopalakrishnayya·—

It has already been circulated the members in the House.

Mr Speaker:— I do not think you are pressing it. We shall now proceed to the discussion of clauses.

Sri Vavilala Gopalakrishnayya:—

నేను press చేస్తున్నాను.

Mr. Speaker - The motion has already been carried you did not bring to my notice your motion early enough

Sri Vavilala Gopalakrishnayya ;—

అధ్యక్షా! ఈ procedure లో మొట్టమొదట కాగితం వచ్చినప్పుడు తమరిని అడిగితే ఇది several discussion తరువాత clause వారీగా discussion వచ్చినప్పుడు proceed అవుదాను అన్నారు. అందువల్ల ఇప్పుడు దానిని నేను తీసుకురావడము జరిగింది. దానిని నేను press చేస్తున్నాను.

The Hon Sri G. Latchanna :—

అధ్యక్షా! procedure లో పెద్దలోపము అనేదిలేదు. ఇదివెంటనే చర్చకుతీసుకురావలసినదని ప్రభుత్వము move చేసిన తరువాత చర్చ పూర్తి అయిపోయింది. వెంకటేశ్వర్లుగారు చర్చ సాగించారు. చర్చ పూర్తిఅయింది. గౌరవసభ్యులు ఆ సమయంలో హాజరులో లేకపోయినందువల్ల జరిగిన లోపమే మోఅని అనుకొంటాను.

Mr, SPEAKER :- As a point of procedure, after the motion for taking the Bill into considaration is carried, the hon, Member's maendment does not arise at all.

GOVERNMENT BILLS

THE ANDHRA ESSENTIAL ARTICLES CONTROL AND REQUISITIONING (TEMPORARY POWERS) BILL 1956

28th Jan 1956]

Sir Vavilala Gopalakrishnayya :–

ఇక్కడ procedure సంగతి వచ్చింది గనుక మనవి చేస్తున్నాను. సవరణ ఇవ్వడం జరిగింది. దీన్ని circulate కూడా చేసి ఇచ్చి వేశారు.

Mr SPEAKER :– Mere circulation is no notice. You have to move it in the House. It must be formally moved, seconded by another member and then only the motion will be put before the House for discussion. By a simple notice to the office it does not come before the House. The procedure requires that every motion has to be moved and it must be moved by the member giving notice, it must be seconded and then only the motion comes up for discussion before the House. In the present case no such motion was moved when I said before the House is that the question/that the Bill be taken into consideration at once. At that time you could have come forward with your amendment.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:- I have sent my amendment. It is already circulated But it did not come before the Speaker. But when it actually did come before the Speaker it was too late and that is why I did not move it. It is not in my hands. Otherwise I would have moved it. So it is in the hands of the office that my amendment did not come up at the proper time.

Mr. SPEAKER :- No matter whether it is in/my hands or in the hands of the office. It is your duty to rise up in the House and move your amendment at the proper time. Mere presentation of paper to the office does not constitute a motion. The rule requires that you should rise at the appropriate time and move your motion then it must be seconded and then only the Speaker will put it before the House for discussion. Since that has not been done to day and since the main motion has already been carried, I do not think we can go back now. So let us now proceed for the discussion of the clauses.

SRI VAVILALA GOPALAKRISHNAYYA: All right, Sir.

Mr. SPEAKER; With regard to the present measure it is already on the Statute book. We are only re-enacting it for the simple reason that the Government could not come in time to extend its life.

SRI P. SUNDARAYYA. But they have included 'charcoal' in the present measure.

Mr. SPEAKER. 'Charcoal', they could have included by a simple notification under the Act, had the enactment been extended for one year in time. For including 'Charcoal' Government need not come to the House. Unfortunately the Act lapsed on 26th January and so we have to pass the whole Act afresh

SRI VAVILALA GOPALAKRISHNAYYA: Sir, I have given notice of an amendment under the Schedule.

Mr. SPEAKER: When we come to the Schedule we shall consider it'

SRI VAVILALA GOPALAKRISHNAYYA: No, Sir The schedule comes under clause 2 (a), It is not a separate sehedule that I want to move, I want 'cement' also to added in the schedule.

MR. SPEAKER: You want one more item to be included in the schedule, There are already two items there, 'charcoal' and 'electrical energy', You want 'cement' to be added as a third isem, In this connection I want to bring to your notice the Government Order issued on this subject, In G, O, Ms, No, 172, Department of Industries, Co-operation and Labour dated 26th January 1956,

Sri Vavilala Gopalakrishnayya :—

అధ్యక్షా, ఆ ఆర్డరు మాదగ్గరలేదు. అది ఉన్నదని చెప్తారు గనుక ఒప్పుకొంటున్నాము. కాని అది ఒక executive order లో కాకుండా, శాసనములోనే ఉంటే సరిపోతుందనుకొంటాను.

The Hon G, Latchanna :—

Central Goverment వారు ఇచ్చినటువంటి Act ను పురస్కరించుకొని ఇప్పుడు మన చట్టము lapse అవుతున్నది గనుక ఒక G, O, ద్వారా అది అములు జరుపబడింది. దానికి statutary strenght ఉన్నది.

Sri Pillalamarri Venkateswarlu :—

చట్టము lapse అవుతున్నది గనుక G. O. ద్వారా అమలు జరుపబడిందని

THE ANDHRA ESSENTIAL ARTICLES CONTROL AND REQUISITIONING (TEMPORARY POWERS) BILL 1956

[28th Jan 1956

అన్నారు కాని చట్టానికి మరల life పోస్తున్నాముగా! అటువంటప్పుడు ఈ చట్టములో అదికూడ పెట్టండి.

Mr SPEAKER:— This is what the Order says. It is for your information. Mr. Gopalakrishnayya.—

In exercise of the powers conferred by Section 18 G of the Industries, Development and Regulation Act, 1951 (Central Act 65 of 1951) read with the notification of the Government of India, Ministry of Commerce and Industries published in the Gazette of India Extraordinary dated 23rd January 1956 delegating the powers of the said section to the Government of Andhra. the Governor of Andhra hereby makes the following order relating to the sale of cement·

(1) The price chargeable on all Portland cement produced in India shall not exceed. Rs. 75/ per ton and for India Cement Ltd, Rs. 71/- per ton, for the Associated Cement Co Ltd., Bombay, and Dalmia Cement (Bharath) Ltd., Dalmiapuram exclusive of the cost of containers, if any, Rs. 75 per ton, for the India Cement Ltd and Rs 71/ per ton, for the Associated Cement Ltd, Bombay and Dalmia Cement (Bharath) Ltd., Dalmiapuram plus the cost of packing which is case of cement packed in new gunny bags shall be limited to a maximum of Rs, 13 7·0 per ton in full wagon loads F. O. R destination for the period from 1st January to 31st March 1956 while the cost of Cement packed in old gunny bags shall be settled mutually between the buyer and seller but should not except...and so on and so forth,

Note: - The producer shall be entitled to charge in addition to theprices mentioned above the excise duty levied on Cement"

Now, in view of this notification ... ...

SRI PILLALAMARRI VENKATESWARLU:— Is the notification made by the Government of Andhra?

Mr. SPEAKER: Yes, under the authority delegated by the Central Government·

28th Jan 1956]

Sir Pillalamarri Venkateswarlu .—

Now we have got our own Act ఇప్పుడునిమెంటు Central Government కు సంబంధించిన subject మనకు సంబంధంలేదు అంటే అది ఒక విషయము. కాని, ఇక్కడ, Central Act ను ఆధారంగా చేసుకొని, ఈ Act lapse అవుతూంది గనుక notification చేస్తామని అంటున్నారు. అలాంటప్పుడు మళ్లీ ఈ బిల్లు తీసుకరాక రాకపోతె లచ్చన్నగారు చెప్పింది correct అవుతుంది. కాని ఈ బిల్లు ఏమో ఇప్పుడు తీసుకవచ్చారు.

India Government Act క్రింద, మన గవర్నమెంటు ఆర్డరు పాస్ చేసింది order ద్వారా పరిపాలనచేసేదానికంటే, Act ద్వారా పరిపాలన సాగిస్తే బాగుంటుంది.

The Hon Sri G, Latchanna :—

ఇప్పుడు మనబిల్లులో ఒక section క్రింద దీన్ని కలుపుకోవలసి వచ్చినా, ఇది central subject గనుక, వారుఇచ్చిన అధికారాన్ని పురస్కరించుకొని ఆ అధికారరీత్యా చేయబడిందని, అందులో refer చేయవలసి యుంటుంది. purpose అంతా ఒకటే కాబట్టి, ఇది బిల్లులో చేర్చకపోయినందువల్ల ప్రమాద మేమీలేదని మనవి చేస్తున్నాను.

Mr. SPEAKER :- Mr. Sundarayya There is already Central Act.

Sri P. Sundarayya ·—

I undestand it, Sir. బొగ్గు, విద్యుచ్ఛక్తి, వీటిని Central Act క్రింద notify చేయడానికి వీలులేదా? I want the Hon. Minister to answer whether the other two things namely charcoal and ellectricity cannot be notified similar notification under the countrol Act, nstead of all this claborate Act.

Tne Hon Sri G. Latchanna :—

ఆ అధికారముఉంటే, ఆపని దానితోపాటుగా చేతుము. చట్టరీత్యా, ప్రభుత్వానికి notify చేసే అధికారము దీనికి ఒక్కదానికే ఉన్నది. తక్కినవాటికి G.O. ద్వారా notify చేసి control చేసే అధికారము లేదు. అందుకుగానే ఈబిల్లు ప్రవేశపెట్టింది.

Sri P. Sundarayya:- Electricity energy గవర్నమెంటు సొత్తుఅయి నప్పుడు, వానికోసం ప్రత్యేకంగా ఈ బిల్లులో పెట్టవలసిన అవసరమేమున్నది.

The Hon. Sri G, Latchanna:-

Electrical గురించి దాన్ని control చేసి, దాని ధర fix చేసి quota నిర్ణ

[28th Jan 1956

యించే అధికారము ఆ చట్టరీత్యా మనకు ఉన్నది ఆ [illegible] lapse [illegible] కాబట్టి, [illegible] ఆ చట్టాన్ని మనము ప్రకటించ[illegible]

Mr. SPEAKER - Mr. Gopalakrishnayya has to satisfy me as to how his amendment will be relevant in view of this G. O. which I read out now

Sri Vavilala Gopalakrishnayya:

అధ్యక్షా ఆ G. O. ఈ నెలాఖరు వచ్చేటప్పటికి lapse [illegible] తిరిగివస్తుంది కాని ఈ లోగా ఖాళీగా ఉంటున్నదాన్ని [illegible] తో దీన్ని తీసుకొని వచ్చామని మంత్రిగారు చెప్పుతున్నారు ఈ assertion [illegible] నాకేమి అభ్యంతరం లేదు.

Mr SPEAKER: The Central Government have taken power to enact in respect of Cement and delegated this power to Andhra Government to issue notifications controlling cement. (Telugu)

They have taken powers to control distribution of cement and they delegated powers to our Government to issue notification in respect of cement. Our Government have issued the notification which I read just now. That notification is now enforced. In view of that notification and in view of the Central Act, this Government have taken power to control cersent So how is your amendment relevant. Your amendment asks the Government to take action respect of cement

Sri Vavilala Gopalakrishnayya:

Notification dated 26th January 1956 అంటున్నారు. 26th [illegible] కానిరావడానికి కారణము మన Act lapse అయిపోతుంది గనుక. Central Government వారు గనుక delegate చేసిన powers ప్రకారం [illegible] అంటున్నారు. కాని మనకు delegate చేసిన powers [illegible] ఉన్నది దాని కోసం Act వ్రాయవలసివున్నది. Act [illegible]. కాని Act వచ్చే లోగా కొంతకాలం ఉంటుంది అందువల్ల ఇబ్బంది వస్తుందని 26th G. O. చేసినారు. కాని దాని వల్ల presumption ఏమి వస్తున్నదంటే [illegible] power లేదు. Act ఏమీ validify కాలేదు. అది validify అయ్యేవరకు ఈ G. O. (executive order) ద్వారా control చేయక పోతే ఇబ్బంది వస్తుంది గనుక ఆ విధముగా చేస్తున్నాము అనేది clear గా కనుపడుతున్నది దానితో కాకుండా, పై అధికారాన్ని [illegible] చేతులలో పెట్టుకోవాలనే అభిప్రాయముతో Bill చేసారు అని clear గా అర్థమవుతున్నది.

28th Jan 1956]

Mr Speaker -Let us not go to motives.
The Hon, Sri Lachanna·

1950 వ సం॥ జనవరి 26 వ తేది వరకు అములులోవున్న చట్టమును పురస్కరించుకొని సిమెంటు కంట్రోలు చేయబడియున్నది. ఆ చట్టములో దానికి సంబంధించిన క్లాజు వున్నది. అని కేంద్రప్రభుత్వము ఆమోదించింది. సిమెంటు కంట్రోలుఅనేది lapse కావటానికి అవకాశమువుండగు కాబట్టి కేంద్రప్రభుత్వమువారు రాష్ట్రప్రభుత్వానికి యిచ్చిన power ను ఉపయోగించుకొని lapse కాకుండా ఒక జి. ఓ. ద్వారా. యొక్క గాని కంట్రోలు విధానమును యథాప్రకారంగా సాగించడము జరిగింది. ఆ జి. ఓ. ప్రకారముగా యీనాడు యీ బిల్లులో దానికి సంబంధించిన క్లాజును చేర్చినంత మాత్రాన, ఇది కంట్రోలునుండి తొలగింపబడే ప్రమాదముగాని, అసందిగ్ధముగాని ఏమీలేదు. ఈ సిమెంటును ఒక notification ద్వారానే కంట్రోలుచేసే అవకాశము ఉన్నది. కాబట్టి ఒకదానినిగూర్చి చెప్పటము అయిందిగాని. మిగతావాటిని గురించి యీ బిల్లు రూపములో తీసుకొనిరావలసిన అగత్యము ఏర్పడ్డది అంతేగాని యీనాడు యీరెండింటికి బిల్లునుతెచ్చి, సిమెంటు ఒక్కదాన్ని నోటిఫికేషనులో పెట్టి, యీ బిల్లులో అవి రెండింటిని చేర్చకపోయినందువల్ల control విధానానికి వచ్చే ప్రమాదము ఏమీ వుండదు.

Sri Vavilala Gopalakrishnayya --

ఇప్పుడు మంత్రి లచ్చన్నగారు చెప్పినది చాలా clear గానే ఉన్నది. అది యేమిటంటే, యిదివరకే దానిలోఉన్నది గనుక రేపురాబోయే యిబ్బంది యీనాడు వస్తుందేమో అన్న అభిప్రాయముతో యీ జి. ఓ. ను తెచ్చామని చెప్పారు. అది యిదివరకే వున్నదిగనుక, యిప్పుడు యిందులోగూడ ఉంచండిఅనే నా కోరిక దానిలో యే యిబ్బందిగాని, చిక్కుగాని, ఉండదు.

ఇకపోతే యింకొక విషయము చెప్పారు. లోగడ దానికివున్న అవకాశము పోతున్నది కాబట్టి, యిప్పుడు దాన్ని ఉపయోగపరచుకోవటానికి ఏ ఆయుధము పనికివస్తుందా అని వెదికితే, కేంద్రప్రభుత్వము రాష్ట్రప్రభుత్వానికి ఏ ఆర్డరుఅయితే యిచ్చారో. దాన్ని పురస్కరించుకొనే. దీన్ని valid చేసుకోవాలనే ఉద్దేశముతో, యీ నాడు యీ జి. ఓ.ను తెచ్చామని clear గా చెబుతున్నప్పుడు, దీన్ని గురించి విధిగా యీ బిల్లులో చేర్చవలసిన అవసరము యిందులో clear గా కన్పిస్తున్నది. అందువల్ల దానిలో యిచ్చినంతమాత్రాన సరిపోదు. దీనిలో పెట్టడమువల్ల నష్టమురాదు. పైగా ప్రయోజనము ఉంటుంది. కాబట్టి యీ బిల్లులో include చేయవలసినదిగా కోరుతున్నాను.

28th Jan 1956]

Sri P. Sundarayya–

Central Act ఏ సంవత్సరములో pass అయిందండీ?

Mr. Speaker:— 1951 వ సంవత్సరములో.

Sri. P. Sundarayya:—

1951 వ సంవత్సరమని అంటున్నప్పుడు, దాని షెడ్యూలులో సిమెంటు యింకా యితర వస్తువులు ఉదహరించి ఉంచారు. 1951 వ సంవత్సరము నుండి సిమెంటుకు కంట్రోలు పెట్టటానికి, కేంద్ర ప్రభుత్వము నుండి నోటిఫికేషను చేస్తుంటే, దాన్ని ఆంధ్ర గవర్నమెంటుయొక్క Control order గా ఎందుకు చేయటానికి 1951 వ సంవత్సరమునుంచి అధికారము వచ్చి వున్నది. అప్పటినుండి దీన్ని ఎందుకు అమలులోకి తేలేదు? ఇప్పుడు దీన్ని దేనికి తీసుకరావలసివచ్చింది? అప్పుడు దీన్ని ఎందుకు తీసివేసి యిందారు? ఈ రెంటిలో భేదము ఎందుకు రావలసివచ్చిందో? [illegible] Confusion ఎందుకు రావలసివచ్చిందో Clarify చేయాలని కోరుతున్నాను.

Mr Speaker:- The clarification is, under the powers of the Central Government and under the powers of provisions of the Act action is taken by this Government.

Mr Hon. Sri G. Latchanna

ఆ విషయము నేనే వివరిస్తాను. 1949 వ సంవత్సరములో నాటి Composite Madras State లో వుండగా ఒక Act ను pass చేసి, దాని ప్రకారముగా యీ సిమెంటును కంట్రోలు చేసుకొని ఉన్నాము. 1950-1951 వ సంవత్సరములో కేంద్ర ప్రభుత్వము యీ సిమెంటును ఒక Subject క్రింద తీసుకొని వున్నది. అందువల్ల అది కేంద్ర ప్రభుత్వము యొక్క చేతిలోకి పోయింది. ఆ తీసుకున్న సంవత్సరములో మనకు యిక్కడ సిమెంటును కంట్రోలుచేసే యాక్టు [illegible] వున్నది. [illegible] కేంద్ర ప్రభుత్వముయొక్క స్పష్టీకరణ తీసుకొనివచ్చి [illegible] ఆ యాక్టును అనుసరించే మనము సిమెంటును కంట్రోలు [illegible] వున్నాము. అందువల్ల దానికి ప్రత్యేకంగా ఒక నోటిఫికేషను [illegible] 1951 వ సంవత్సరములో కేంద్ర ప్రభుత్వము సిమెంటును ఒక Subject గా తీసుకున్నది. ఆయాక్టు ప్రకారము సిమెంటును కంట్రోలు చేస్తూ [illegible] కేంద్ర ప్రభుత్వం యొక్క ఆమోదమును పొంది వున్నాము గనుక, దీనికి anomaly create కాలేదు. ఈ కంట్రోలుకు కాలపరిమితి 1956 వ సంవత్సరము [illegible] 26 వ తేదితో ముగిసిపోతున్నది. అందువల్ల ఆ యాక్టులో వున్న clauses ను ఆధారంగా తీసుకొని యీ కాలపరిమితి expire కాకుండా [illegible] యీ చట్టమును నిలుపుదలని వున్నాము. ఇప్పుడు ప్రభుత్వానికి [illegible] purpose serve అవుతున్నదా లేదా అనేది చూడాలి. [illegible] అందువల్ల యిందులో పెద్ద ప్రమాదముగాని, confusion గాని, anomaly గాని create కాలేదు.

Sri PILLALAMARRI VENKATESWARLU.

ఇప్పుడు లచ్చన్నగారు చెప్పినదాని ప్రకారం 1951 వ సంవత్సరము వరకుకూడ సిమెంటు అనేది States, Subject గా పరిగణించబడియున్నది. ఆతరువాత అది Central Subject క్రింద మార్చబడియున్నది. అంతమాత్రముచేత రాష్ట్ర ప్రభుత్వానికి సిమెంటుమీద అధికారము లేదనా?

The Hon. Sri G. LATCHANNA.

ఇప్పుడు Central Act ప్రకారముగా, సిమెంటుమీద అధికారము కేంద్ర ప్రభుత్వమువారు తీసుకున్నారు. ఆ అధికారము తొలిగించే పరిస్థితి యేమి యిప్పుడులేదు. బిల్లులో లేదని మనము భావించవలసిన అవసరములేదు.

Sri PILLALAMARRI VENKATESWARLU.

అయితే, దీనిని అంతటినీ ఒక మాటలో చెప్పాలంటే, సిమెంటు అనేది States, Subject కాదు. అంతేనా?

The Hon. Sri G. LATCHANNA. అంతే.

Sri PILLALAMARRI VENKATESWARLU.

అయితే, యీ కంట్రోలు అనేది ఎప్పుడు వచ్చింది? Indian Constitution వచ్చిన తరువాతనా! రాకపూర్వమా? లేకపోతే, యీ బిల్లు ప్యాసు అయిన తరువాతనా? అదీగూడ కాకపోతే, కేంద్రమువారు ఆర్డరు యిచ్చిన తరువాతనా? ఇందులో ఏది?

The Hon. Sri G. LATCHANNA.

1949 వ సం॥నుండి సిమెంటు కంట్రోలు చేయబడింది.

Mr. SPEAKER:

I will clarify the position. Control over cement is exercised by this Government under the Cement Control Order issued under the provisions of the Madras Essential Articles Control and Requisition (Temporary Powers) Act, 1949. At present the control in respect of cement is confined to price control and the licensing of stockists. On the distribution side there is no rigid control. In view of the large capital construction works and other special irrigation and hydro-electric projects it has been

considered that it may be necessary to tighten the control over the distribution of cement. It may be mentioned that cement is included in the First Schedule to the Industries Development and Regulation Act, 1951 (Central Act), and cement industry is one of the industries which has been declared by the Union Government as one expedient in the public interest to take under their control." In this connection I would like to refer you to one clause in the list of Central Subjects. Where Parliament passes a legislation saying that it is in the interest of the country it should take control, the Parliament gets the power. This is what I find in the Union List:

Regulation of mines and mineral development to the extent to which such regulation and development under the control of the Union is declared by Parliament by law to be expedient in the public interest.

I think they have taken power under this item (54).

The Hon. Sri G. LATCHANNA.

అధ్యక్షా మరొక విషయము చెప్పదలచినాను. [illegible] కొత్తగా ఏ రాష్ట్రము గాని ఒక [illegible] చేయలేదు. ఈ List of Concurrent Subjects లో ఉన్నదని చెప్పవలసియున్నది. [illegible] anomaly అవుతుంది. కేంద్ర ప్రభుత్వమే దీనిని controlled article క్రింద declare చేసింది. ఏ రాష్ట్రమైనప్పటికినీ, యీ Control విధానము ఏవిధంగా [illegible], ఆ కేంద్ర ప్రభుత్వము ఆమోదించి, రాష్ట్ర ప్రభుత్వానికి [illegible] ఇచ్చింది. [illegible] అనేది ఇండియాకంతటికినీ controlled article గా [illegible]. ఇప్పుడు దీన్ని ఏవిధంగా కంట్రోలు చేయడము [illegible] కేంద్ర ప్రభుత్వము [illegible] ద్వారా అంతేకాకుండా [illegible] ఉన్నది. [illegible] కారము చట్టమువల్లనే ఏర్పడ్డది. అప్పటినుంచి యిది controlled article గానే ఉన్నది. ఇప్పుడు 26 వ జనవరితో దీనికి కాలపరిమితి expire అవుతుంది కాబట్టి దీనికి మనము ఒక బిల్లు తీసుకొని రావలసిన అవసరము వచ్చింది. తిరిగి దీన్ని మనము రాష్ట్ర ప్రభుత్వముయొక్క హస్తములోనున్న కొన్ని articles ను control చేసే సందర్భములో, యీ సిమెంటు యివరకే controlled article క్రింద కేంద్ర ప్రభుత్వం declare చేసింది కాబట్టి, యిక దీన్ని గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరము లేదు.

Mr. SPEAKER :

I will read the relevant provision in the Central Act, "power to control supply, distribution, prices etc. of certain articles " The Central Government so far as it appears to it to be necessary or expedient for securing the equitable distribution and availability at fair prices of any article or class of articles relatable to any scheduled industry may notwithstanding anything contained in any other provision of this Act by notified order provide for the regulating supply and distribution thereof and trade and commerce therein

Sri P. SUNDARAYYA :

మంత్రిగారు ఇప్పుడు ఇచ్చిన సమాధానం అనవసరమైన ప్రశ్నలకు దారితీస్తుంది.

Mr. SPEAKER :

Section 25 of that Act deals with the delegation of power. Under this section power is delegated to our Government to issue notification. Our Government has issued the notification. So much so, the position is this: This has become a subject taken cognisance of by the Central Government and legislation was made by it. So I think your amendment is not in order, Mr.Gopalakrishnayya. I think we have had sufficient discussion on this matter. The discussion is now closed.

The House will now rise for lunch rise and meet again at 2-30 P.M.

(After Lunch - 2-30 P. M.)

CLAUSE 3

Mr. SPEAKER :

Since there are no amendments to the clauses I shall put the clauses to the vote of the House.

Sri PILLALAMARRI VENKATESWARLU :

The Hon. Minister would like to clarify the position with reference to clause 3 before that clause is put to the vote of the House.

The Hon. Sri G. LATCHANNA:

అధ్యక్షా, బిల్లులోవున్న 7 (a) క్లాజులో Agriculture క్రింద food stuffs కు సంబంధించినవి ఏవీకూడా State Subjects క్రిందకు రావు. [illegible] Central Subjects క్రిందకు వస్తాయి. [illegible] తరంగా యిప్పుడు ప్రవేశపెట్టబడుచున్నదే కాని, [illegible] కూడ చేర్చబడలేదు. Agriculture క్రిందకు [illegible] Casurina trees వగైరాలు, అంటే, ఆహారపదార్థాలకు సంబంధం [illegible] State subjects గా వున్నవి. ఆహారపదార్థాలకు సంబంధించినవి Central subjects. కాబట్టి, వాటికి మన State Government కు [illegible] ములేదు. అందువల్ల యీ క్లాజు ప్రకారము [illegible] schedule లో [illegible]. (Interruption). ఒక Notification [illegible] వుండే Crop ఏదైనా, Controlled article క్రిందకు [illegible] ప్రభుత్వానికి అధికారము మాత్రము యివ్వడం [illegible] Controlled పదార్థాలు అనేవి ఏవీ యిప్పుడు లేవు. కాని [illegible] వ్యవసాయపంటలను అవసరమైతే కంట్రోలు చేసే అధికారము మాత్రము యీ ప్రభుత్వానికి వస్తుంది. ఉత్తరోత్తరా, ఏదైనా emergency వస్తే, [illegible] పోతే, యింకా ఆహారపదార్థాలకు సంబంధించినవి కాని agricultural crop దేనినైనా control చేయుటకు ప్రభుత్వానికి [illegible] బట్టి Charcoal, Electric Energy [illegible] Schedule లో [illegible]. కాబట్టి యిప్పుడు యీ బిల్లు [illegible] Charcoal, Electric Energy యీ రెంటిమీద కూడ control [illegible] ప్రభుత్వానికి అధికారము వస్తుంది. మరిదేనిమీద control వుండేది [illegible] control పెట్టాలంటే [illegible] notification [illegible] notification చేయుటానికి అధికారము ప్రభుత్వానికి యీ క్లాజు [illegible] ఆహారపు పదార్థాలు పండించినవి [illegible] కం చేకూడదు, [illegible] అధికారము మన [illegible] ప్రభుత్వానికి [illegible] ప్రభుత్వానికి సంబంధించిన విషయం. దీనిమీద అధికారము [illegible] ప్రభుత్వానికి లేదు (Interruption). బిల్లులోని 7 వ క్లాజు ఆహారపదార్థాలకు సంబంధించని agricultural crops కు సంబంధించినది.

Sri PRAGADA KOTAIAH: Cl. 7 (a), (b) [illegible] సంబంధించినంతవరకు రాష్ట్రప్రభుత్వానికి అధికారములేదు [illegible]. Commercial crops ఉన్నాయి. వాటి విషయంలో [illegible] తగాదా వచ్చింది. గుంటూరుజిల్లాకు సంబంధించినంతవరకు [illegible] హెచ్చుగా ఉన్నది కాబట్టి గానిని పరిమితం చేయాలని order జారీచేయడం, దాని మీద రాష్ట్రం మంత్రంమీద ఆందోళన చేసిన తరువాత ప్రభుత్వం దానిని వదలివేయడం జరిగింది. Commercial crops ను control చేయాలనుకుంటే సరియైన కనుమానం

తీసుకురావడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటేనే ఇలాంటి control నిబంధనలను అమలువేయడానికి అవకాశం ఉండాలి. దానినిగురించి ఏమి పొందుపరచకుండగా, మాకు అవసరం అని తోస్తే మేము విధినిషేధాలు ప్రవేశపెడతాం అనిచెప్పి ప్రభుత్వం అధికారం తీసుకోవడం అనుచితం అని అభిప్రాయపడుతున్నాను.

Sri S. RANGANATHA MUDALIAR:

Mr. Speaker, Sir, I want one more point to be clarified. This Bill seeks to control production etc. of electrical energy. Now in our State there are several private bodies engaged in the production of electrical energy like electrical corporations. Does this Bill seek to control all those agencies, if so, what is the sort of control?

The Hon. Sri G. LATCHANNA:

ఇది ప్రధానంగా price control చేయడానికి ఉద్దేశించబడిన చట్టం. గౌరవ సభ్యులు చెప్పిన విషయం గురించి మరొక చట్టం ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో శాసనం చేయడం దానిమీద కోర్టులకు వెళ్ళడం, దానిలో lacuna హైకోర్టు point out చేసిన తరువాత దానికి ప్రత్యేకంగా ఒక చట్టం తీసుకురావడం జరిగింది. Private production control చేసే చట్టం ప్రత్యేకంగా ఉన్నది.

Mr SPEAKER: The question is:

"Clause 3 do stand part of the Bill."

Clause 4 and 5 were put and carried.

Clause 6 was put and carried.

CLAUSE 7

Mr. SPEAKER: Motion moved - 'That Clause 7 do form part of the Bill.'

Sri PRAGADA KOTAIAH:

అధ్యక్షా, దీనిమీద కొంత చర్చించడానికి అవకాశం కల్పించడం ప్రభుత్వం నుంచి సరైన సమాధానం రాబట్టడం కూడా అవసరమని భావిస్తున్నాను. ఎందువల్లనంటే ప్రభుత్వం notify చేసినప్పుడు మాత్రమే తమకు అధికారం కలుగుతుంది కాబట్టి యిప్పుడు commercial crops control చేయాలనే టువంటి ఆలోచన తమకు ఏమీలేదని మంత్రిగారు స్పష్టంగా చెప్పారు. చెప్పినప్పటికీ ఒకసారి ఒక

ప్రొవిజన్ యీ bill లో పొందుపరచిన విధానం [illegible] అవసరం లేకుండా ప్రభుత్వం Executive గానే notify చేస్తూ commercial crops control చేసేటటువంటి పరిస్థితులు ఏర్పడవచ్చు. [illegible] అలాంటి పరిస్థితులలో, commercial crops [illegible] వంటి ధరలు రాబట్టేదానికి స్వతంత్రమైనటువంటి విధానం యీ ప్రభుత్వం [illegible] కలిగివుండాలి. లేనప్పుడు వాటిని control చేయడానికి [illegible] యీ clause ను యింగులో పొందుపరచడం [illegible] యీ clause ను మినహాయిస్తే బాగుంటుందని [illegible].

Sri T. N. VENKATASUBBA REDDY:

Mr. Speaker, Sir, I do not know in what form the original Act was passed. I think the original Essential Articles Control and Requisitioning Act was passed during war time when there was a paucity of all sorts of materials in our country. After the war came to a close many articles came into free supply and at present there are very very few articles which are in short supply. The Government of India and the State Government have taken power to re-control power energy and also cement and steel. In this State control over charcoal was brought in for only one purpose. In the districts adjoining residuary Madras State, namely, Chittoor, Nellore and Cuddapah, the zamindari forests were misused by felling trees and producing charcoal and transporting them to the Madras State in such a large scale that the previous Ministry was forced to control charcoal. One can understand control of electrical energy, because there are a number of private corporations charging a high rate on electric power produced by them. But there is no need for control of agriculture. Should any need arise the Government may at any time come forward a Bill for that. So I appeal to the Government to delete clause 7 altogether. Government have also taken powers under clause 3 (2) (k) to search premises which includes dwelling houses.

Mr. SPEAKER: Is the Hon. Member now speaking on clause 3?

Sri T. N. VENKATASUBBA REDDY: No, Sir. I am only drawing attention to it. I appeal to the Hon. Minister to take away that power from the Bill. We all know that in

the Sales Tax Act it is the only Deputy Commissioner of Commercial Taxes who can search houses. I fail to see any need to take power to search premises for 'charcoal' and 'electrical energy'. Once again I appeal to Government to delete clause 7 from the Bill.

Sri VAVILALA GOPALA KRISHNAYYA:

అధ్యక్షా, దీంట్లో ఒక అనుమానం అగుపడుతున్నదండీ. Food crops కు సంబంధించి control తెచ్చేది ఏమీ లేదని చెప్పారు. సరే, బాగుంది, తరువాత commercial crops గురించి ఎప్పుడు control చేయాలన్న అభిప్రాయమే మాకు లేదని చెప్పారు. ఇక ఈ Section ఎందు కసలు? దీంట్లో food కు సంబంధించి ఏమీ లేదు. Commercial crops control చేయాలన్న ఉద్దేశ్యంలేదు. రెండూలేక పోతే యీ bill లో యీ Section ఎందుకు? ఏదన్నా control పెట్టదలచుకుంటే floor of the House మీద చెప్పండి. అక్కరలేని దానికి మీకు అధికారం ఎందుకు? Clarify చేయాలని అడుగుతున్నాను.

Sri D. GOPALA RAO: Mr. Speaker, Sir, I humbly appeal to the Hon. Minister to please see that this clause 7 is deleted from the Bill. Since he has given the assurance that this Bill is not to affect agriculture I do not see any reason why he should not concede to delete this clause from the Bill. I appeal to him to do so.

The Hon. Sri G. LATCHANNA: అధ్యక్షా! మొట్టమొదట నేను మనవి చేసినప్పుడే యిది ఒక Bill రూపంగా ఎందుకు ప్రవేశపెట్టవలసి వచ్చిందీ అనే విషయాన్ని గురించి చెప్పిఉన్నాను. ఈ నెల 26 వ తేదీతో యీ చట్టం expire అయిపోయినందువల్ల దానిని తిరిగి extend చేసే possibility పోయింది. తిరిగి enactment చేయవలసిన అవసరం కలిగింది. ఏ చట్టమైతే పొడిగించవలసి వుండెనో ఆ చట్టం సకాలంలో పొడిగించే అవకాశం లేక పోయినందువల్ల తిరిగి దీనిని Bill రూపంగా ప్రకటించ వలసివచ్చినందువల్ల పాత చట్టంలోనున్న clause లన్నీ యధాతథంగా ప్రకటించి ప్రవేశపెట్టడం జరిగింది. 1929 లో మనం pass చేసుకున్న చట్టంలో ఉన్న clause నే ఈ బిల్లులోకూడ వ్రాస్తున్నారు. ఈ చట్టాన్ని ప్రతియేటా మనం ఒక్కొక్క ఏడాది పొడిగించు కుంటూ వస్తున్నాం. వెనుకటి చట్టంలోనున్న క్లాజులనే ఈ బిల్లులో ప్రవేశపెట్టడం జరిగింది. అయితే గౌరవ సభ్యులు గోపాలకృష్ణయ్యగారు "ఆహార ధాన్యాలను పంటలను control చేసే అధికారం మనకు లేనప్పుడు, వ్యాపార పంటలమీద control తెచ్చే ఉద్దేశ్యం లేనప్పుడు యీ clause ఎందుకు ఉంచారు?" అని అడిగారు. ఈ

క్లాజును ఉంచవలసిన అవసరం ఒక విషయంలోనే ఉన్నది. ఈ నాడు మన రాష్ట్రంలో నున్న పరిస్థితులలో వంటచెఱకు యిబ్బంది కలిగే అవకాశాలు కొన్ని జిల్లాలలో ఉన్నాయి. ఏదయినా అవసరం వచ్చినప్పుడు యీ వంటచెఱకు, సరుకులు [illegible] వాటి రవాణాను control చేయవలసిన సందర్భం ఏర్పడవచ్చును. అటువంటి పరిస్థితులలో ఈ clause లేకపోయినట్లైతే ప్రభుత్వం మళ్లా ఒక ordinance ను జారీ చేయడంగాని, శాసనాన్ని పాస్ చేయడంగాని జరుపవలసి వస్తుంది. [illegible] అత్యవసర పరిస్థితిని దేనినైనా meet కావడానికి యీ clause లేనప్పుడు ప్రభుత్వానికి యిబ్బంది ఉంటుంది. ఇటువంటి చట్టం 1929 వ సంవత్సరం నుండి అమలులో వుంది. 1929 నుంచి 1956 వరకు కలుగనటువంటి ప్రమాదం [illegible] నని ఆందోళన పడవలసిన అవసరం లేదు అని నా మనవి. [illegible] కోరుతున్నారు కాబట్టి యీ clause remove చేయడానికి ప్రభుత్వానికి ఏమీ అభ్యంతరం లేదు.

So I beg to move:

"That clause 7 be deleted."

Mr. SPEAKER: The question is:

"That clause 7 be deleted."

The motion was carried.

Mr. SPEAKER:

Consequential changes will be made and the other clauses will be re-numbered.

Clause 8 was put and carried.

CLAUSE 9.

Mr. SPEAKER:

I shall put the consequential amendment first to the vote of the House. The question is:

"That in clause 9 (1) (b) the words 'and 7 of (i)' be omitted."

The motion was carried.

Clause 9 as amended was put and carried.

CLAUSE 10.

Mr. SPEAKER:

I shall now put the consequential amendment to the vote of the House. The question is:

"That in clause 10 the words 'or section 7' be deleted."

The motion was carried.

Clause 10 as amended was put and carried.

Clause 11 was put and carried.

CLAUSE 12

Mr. SPEAKER: I shall put the consequential amendment to the vote of the House. The question is:

"That in clause 12, the words 'or section 7 (1) (a)' be deleted."

The motion was carried.

Clause 12 as amended was put and carried.

Clause 13 was put and carried.

CLAUSE 14.

Mr. SPEAKER: The question is:

'That in clause 14, the words "or section 7" be deleted.'

The motion was carried.

Clause 14 as amended was put and carried.

Clauses 15, 16 and 17 were put and carried.

CLAUSE 18.

Mr. SPEAKER: The question is:

That in clause 18, the words "or section 7" wherever the occur be deleted.

The motion was carried.

Clause 18 as amended was put and carried.

Clauses 19, 20, 21 and 22 were put and carried.

Clause 2 was put and carried.

Clause 1 was put and carried.

The Preamble was put and carried.

SCHEDULE.

Mr. SPEAKER:

I rule Sri Vavilala Gopalakrishnayya's amendment as out of order.

The Schedule was put to vote and carried.

Sri T. N. VENKATASUBBA REDDI:

Sir, I wish to draw the attention of the Government that the provision in clause 3 (2) (k) for 'entering and search of premises' may cause hardship to the people in dwelling houses. So I would request the words 'not being dwelling houses' may be added after the words 'premises.'

Mr. SPEAKER: I think you are too late.

Sri T. N. VENKATASUBBA REDDI:

Then I can only request the Hon. Minister to issue clear instructions that dwelling houses should be entered only after giving previous notice.

Mr. SPEAKER:

There are already general instructions that previous notice should be given before searching private houses and that reasonable time should be given to the womenfolk to vacate before a search is made.

The Hon. Sri G. LATCHANNA:

కాపురాలు చేస్తున్న ఇండ్లలోనికి officers ప్రవేశించకుండా ఉండేటట్లుగా ప్రభుత్వం హామీ తప్పకుండా ఇస్తుంది.

పిల్లలమర్రి వెంకటేశ్వరరావుగారు క్లియర్ గా చెప్పారు. డ్రైనేజివాడుకొన్నందుకు డబ్బు అని లక్ష్మీనారాయణరెడ్డిగారు చెప్పారు. అది వాడుకొన్నందుకు కాదు. హౌసుటాక్సు వేసినప్పుడే మేము డ్రైనేజిటాక్సు, Water tax, ఇతర లైటు టాక్సు అన్నీ కలుపుతాము. కాని యెవరన్నా ప్రత్యేకంగా కావాలిఅంటే వారు కట్టిందానికేమైనా వేస్తామంటారు. అచ్చంగా వాళ్ళుకట్టిందానికి యెవరికైనా యేలాంటి అభ్యంతరంలేదు. కాని అవి తక్కినవాటిలో కలిపేటట్లయితే వాళ్ళకువేస్తు న్నట్లు అర్థంకాదు. అయినా నాకు డ్రైనేజిసంగతి బాగాతెలియదు. నేను యెప్పుడు మునిసిపాలిటీలో వున్నవాడినిగాను కనుక డ్రైనేజిసంగతి తెలియలేదు. ఆ విషయం నేను అనుభవమున్నటువంటి పెద్దలకే వదలుతాను. కానీ నేను చెప్పేది ఒకటి. ఈ డ్రైనేజీని మళ్ళీ ప్రత్యేకంగా వెయ్యాల్సిందే. కాదంటే వాళ్ళు కట్టుకోవచ్చు. ఒక్కొక్క మునిసిపాలిటీకి 100 లక్షలు, 20 లక్షలు, 15 లక్షలు అని లెక్కలుచెప్పారు. ఆడబ్బు యెంతవరకు యిచ్చారు. అది యెంతవరకు యివ్వడానికి సంసిద్ధంగావున్నది. వాళ్ళు దానిని వెంటనే యెంతవరకు వుపయోగపరచేది వున్నదో అది చెప్పకుండా యీ వైపునుంచి తీసుకొంటే దాంట్లో చిక్కువుంది. కనుక యివి అన్నీ డిటైల్సే. కాని మనంయిక్కడ డిటైల్స్ డిస్కస్ చేయకుండా పెద్దవిశాలమైన సమస్యలపైన మనం చర్చచెస్తే అది ఆచరణలోకి పొయ్యేటప్పటికి చాలాఇబ్బందులు వస్తాయి. అందువల్ల దీనికి ఈ educational institutions, hostels వీటివిషయమైకూడా ఆలోచించి వాళ్ళకుకూడా నీటిసప్లయి చేయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(At this stage, Mr. Speaker resumed the Chair)

Sri K. V. RAMANAYYA :—

[illegible] రెండు [illegible] యీ amendment [illegible] మునిసిపాలిటీ [illegible] High Court లో [illegible] చేసినట్లుగా [illegible] అన్నారు. [illegible] చెప్పారు [illegible] ఏ [illegible] కాబట్టి [illegible] పద్ధతిమీద High Court [illegible] ఒకటి, ఇప్పుడు [illegible] Domestic purposes [illegible] Amendment అని [illegible] Objects and reasons [illegible] working [illegible] Clause 4 లో "Although the Madras District Municipalities Act authorises the levy of a water and drainage tax to provide for expenses connected with the construction, maintenance, repair, etc. of water and drainage works, there is no specific provision in the Act authorising the municipal council to levy a rent for the use of the drainage and for the discharge of sullage into Municipal drains." అని ఉన్నది.

ఈ [illegible] "rent" [illegible] "Rent" అనే మాటను [illegible] use [illegible] Specific provision [illegible] House Tax, Drainage Tax,

28th January 1956

Sri K. V. Ramanayya

Water Tax, and Lighting Tax ఈ నాల్గింటిక్రింద కలిపి మునిసిపాలిటీ టాక్సు వేస్తున్నారు. Light tax అని, యిప్పుడు electricity వచ్చినతర్వాత దానికి ప్రత్యేకంగా బిల్లుచేస్తున్నారు. ఈ డ్రైనేజిటాక్సు అనేది, ఆ డ్రైనేజి లేకపోయి, ఆ డ్రైనేజి సిస్టంలేకపోయినా యివి వసూలుచేస్తూనేవున్నారు. water supply చేసినా చెయ్యకపోయినా యివి మళ్ళీ వసూలుచేస్తూనేవున్నారు. కొన్నిచోట్ల మచిలీపట్నంలో నూతులనుంచి నీళ్ళు తీసుకొని వాడుకునేవాళ్ళకుకూడా చాలా కాలం వరకు water tax కూడా చార్జిచేసాము. వాళ్ళుకూడా కోర్టుకువెళ్లారు. కోర్టుకు వెళ్ళినప్పటికికూడా ఆది మునిసిపాలిటీచేసిన చార్జీలు సరేనన్న తీర్పులు వచ్చినాయి. ఇప్పుడు యిందులో rent అన్నారు. యేదో దొడ్లోవాడుకున్న మురుగునీరు మురుగు కాల్వకు వచ్చినందులకు rent చార్జిచేయడంలో objects & reasons లో rent అనే పదమును use చేసారు. ఆ రెంటు అనే మాటకు అక్కడ అర్థంలేదు. అది అక్కడ సక్రమంగాలేదు. Licence fee అనండి యేదైనాఅనండిగానీ దొడ్లోనీరు కాలువకు రానిచ్చినందులకు అద్దెకట్టాలన్నారు. What is rent? That is an important word and I think the Hon. Minister will agree with me and try to remove that word from that objects and reasons. రెండవది డ్రైనేజిచార్జి అనేది ఇదివరకే వసూలుచేస్తున్నారు. ఇప్పుడు క్రొత్తగా డ్రైనేజి అందులో పెట్టుకున్నందుకు డ్రైనేజి అడిషనల్ చార్జి అన్నారు. ఎక్కడ అయితే ఏ మునిసిపాలిటీలోనయితే డ్రైనేజిస్కీము sanction చేసి డ్రైనేజిస్కీము అములులో పెట్టి అండరుగ్రౌండు కానియ్యండి, ఓవరుగ్రౌండు కానియ్యండి, Drainage Scheme full గా అమల్లో పెట్టినచోట చాలాడబ్బు అయినమాటనిజమే. ఇదివరకు బందరుమునిసిపాలిటీకి ఒకప్పుడు estimate వేసి 3, 4 లక్షలు అవుతుందను కొన్నది యిప్పుడు 77 లక్షలకు వేశారు. యెక్కువ కాస్టు అయ్యే ఈ Drainage Scheme అమల్లోకివచ్చినతర్వాత అదనంగావేస్తే అర్థంవుంది గాని Drainage Tax యింకా మచిలీపట్నం మునిసిపాలిటీలోవున్నట్లే ప్రయారిటీలిస్టులో Ist, 2nd five years లో లేదు. ఇది ముందు ముందు III year plan లో వస్తుందో, IV year ప్లానులో వస్తుందో, V year ప్లానులో వస్తుందో, అది భగవంతుడికి తెలియాలిగాని మనుష్యమాత్రుడికి తెలియడానికి ఆవకాశంలేకుండావున్నది. ఇప్పుడువున్న ఆర్థిక పరిస్థితులనుబట్టి అటువంటి పరిస్థితులలో Act కనుక ప్యాసుచేసినట్లయితే రాబడినుంచి కూడా drainage scheme ప్రారంభించకపోయినప్పటికి యిదివరకే మునిసిపాలిటీ డ్రైనేజిటాక్సు వసూలుచేస్తున్నప్పటికీ యీ అదనంగా వాళ్ళమీద వసూలుచేయడానికి అధికారం యిస్తాము కాబట్టి అది సద్వినియోగం అవుతుంది. కాబట్టి ఎక్కడఅయితే drainage facilities యేర్పాటైందో అక్కడ drainage scheme పూర్తి కంప్లీటు అయినతర్వాత వేశారు అంటే యిందులో అర్థంవుంది. ఇప్పుడు అదిలేదు యింట్లోనుంచి,

28th January 1956

Sri K. V. Ramanayya

[illegible] drainage works [illegible] 30 [illegible] generation[illegible] Drainage Tax [illegible] Chamber of Chairmen [illegible]

[illegible] commercial purposes [illegible] as it is [illegible] మునిసిపల్ [illegible] 30 [illegible]

Sri K. V. Ramanayya

యివ్వమంటే, కాంట్రిబ్యూషన్ యివ్వలేనివాండ్లగతి యేమికావాలి. ఇది యెంతఅని నిర్ధారణచేయుటకు యిది అంతా కఠినసంగతి. Act అక్కరలేదు. మేము మునిసిపాలిటీకి కాంట్రిబ్యూషన్ యిస్తున్నాము అంటే పుచ్చుకోవచ్చును. వానికైమో మన లెజిస్లేటివ్ అథారిటీ అక్కరలేదు. ఇప్పుడు ముందు తీసుకొన్నవాళ్ళకు ప్రయారిటీ యివ్వమనటంతోటే చాలాప్రమాదము అన్నమాట నిజం. డబ్బుగలవాండ్లమాట సాగుతుంది. అంత కాంట్రిబ్యూషన్‌లేనివాండ్లమాట సాగదు.

అందుచేత ఇవన్నీ ఆలోచించి బందరు మునిసిపాలిటీలో 40 వేల జనాభా ఉన్నప్పుడు water works పెట్టారు. ఇప్పుడు బందరు జనాభా 90 వేలు అయింది. ఇదివరకుఉన్న చెఱువులుమాత్రమే ఇప్పుడూఉన్నాయి. 90 వేలమందికి water supply చేయాలి. ఆ చెఱువులు చాలవు కాబట్టి 3వ tank కట్టాలన్నారు. ఇంకొక high level tank కట్టాలన్నారు. దానికి కేంద్రప్రభుత్వమువారు 4½ లక్షల రూపాయలు ఇచ్చారు. దీనిపని ప్రారంభించబోతున్నారు. ఇవన్నీ కట్టినతరువాత ఇంకా కొన్ని పంపులు ఇవ్వడానికి వీలవుతుంది. అసలు ఇప్పుడు పంపులలో నీరు బాగా 8 గంటలవరకే వస్తుంది. 9 గంటలకు high pressure తగ్గిపోయి ధార తగ్గిపోతుంది. కాబట్టి ఇవన్నీకూడా ఇప్పుడు cost contribution కావాలంటే సరియైన water, దానికి తగినటువంటి casulating tanks, storage tanks, high level tanks ఇవన్నీ కట్టినతరువాత అప్పుడు ఎక్కువమందికి supply చేయడానికి తగిననీరు అక్కడఉంటే అప్పుడు వారికి ఇవ్వాలన్నప్పుడు Contribution అనేది ఎట్లాపెట్టాలి, ఏ నిష్పత్తిప్రకారం పెట్టాలి అనేది అన్నీకూడా చెప్పకుండా కౌన్సిలర్సు యొక్క నిర్ణయానికి విడిచిపెట్టుచున్నారు. వాళ్లుకూడా ప్రజలచేత ఎన్నుకోబడినవారే. వారుకూడా వారియొక్క విధ్యుక్తధర్మాన్ని నెరవేర్చాలని మనము అనుకోవలసిన పనిలేదు. అయినప్పటికీ human nature being what it is, caprices and whims దానినిబట్టి పోకతప్పదని నా అనుభవాన్నిబట్టికూడా నేను చెబుతున్నాను. ఈ contribution అనేదానికి limit ఎంత? Contribution ఇచ్చినవానికే ఇవ్వండిఅంటే ఇవ్వలేనివానిగతి ఏమిటి? అసలు గాలి, నీరు అనేది భగవంతునిసృష్టివల్ల ఏర్పాటుచేయబడ్డవే. గాలి అనేది మనకు ఎట్లోఉన్నది. Electric fans ఇస్తే ఎలాగో పన్ను వసూలుచేస్తున్నాము. Water అనేదికూడా మానవునికి చాలా అవసరము. ఎక్కువ taps ఇచ్చేవాళ్లకు ఎక్కువపన్ను వేయండి. అంతేకాని ఒక tap కావాలన్నా ముందుగా contribution ఇచ్చేవాళ్లకే ఇచ్చామంటే, ఇవ్వలేనివానిగతి ఏమికావాలి. వాళ్లకు ఎప్పుడు chance వస్తుంది. డబ్బున్నవాళ్లకు ఇచ్చామంటే 1000 మంది ముందర బయలుదేరుతారు. ఆ 1000 మందీ అయ్యే

Sri K. V. Ramanayya

వరకు డబ్బులేనివాళ్లు అలాగ నీరులేకుండా ఉండిపోవలసిందేనా ? ఆ పద్ధతి మంచిది కాదు. అందువల్ల ఎక్కడెక్కడ taps అవసరమో అక్కడ ఇవ్వడము బాగుంటుంది కాని డబ్బుమీద ఆధారపడితే పనిలేదు. ఒకచోటలో 90 వేలమంది జనాభా ఉన్నదంటే డబ్బునుబట్టి పనిచేసుకోగలిగినవారు ఏ 5 వేల మందో, 6 వేల మందో ఉంటారు. మిగతావారంతా డబ్బులేనివారే. అందువల్ల డబ్బులేనివారు ఇబ్బంది పడవలసిందేనా ? అందువల్ల ఈవిషయం జాగ్రత్తగా ఆలోచించవలసిందిగా మనవి చేస్తున్నాను. Commercial purposes కు అయితే ఎక్కువపన్ను వేయడము న్యాయము. వాళ్లు లాభముపొందుతున్నారు కాబట్టి వాళ్లమీద వేయండి. Hostels కు, educational institutions కు, దేవాలయాలకు ఇదివరకే Municipal Act లో పన్నులేకుండా చేయడానికి అవకాశం ఉన్నది. ఈ విషయము ఇంతకుముందు గోపాల కృష్ణయ్యగారుకూడా చెప్పారు. వాటికి పన్నులేకుండా ఉండాలని గాని నీరు సప్లయి చేస్తున్నారు. కాబట్టి వాటిసమస్య ఇప్పుడు లేనేలేదు. అన్ని మునిసిపాలిటీలలో ఈవిధంగానే దేవాలయాలకు పన్ను మినహాయించుకుంటారని నా నమ్మకము. బందరు మునిసిపాలిటీలో ఆ విధముగా చేయబడ్డది.

Coffee hotels వారిమీద వేయండి. సినిమాహాలువారిమీద వేయండి. ఇవి business కు సంబంధించినవి కాబట్టి వాటిమీద ఎక్కువ tax వేయడము సబబే. లేకపోతే మునిసిపాలిటీ సాగదు. Contribution ఇచ్చినవారికి ముందు ఇవ్వడము పొరపాటు.

దొడ్లోనుంచి బయటకు మామూలుగా నీరువస్తే దానిని drain అన్నారు. దాని మీద ఇంతవరకే tax వేస్తున్నారు. దానిని rent అన్నారు. ఆ rent అనేపదానికి అర్థములేదు. అది అక్కడ ఉపయోగపడదు. It does not convey any sense. అది తీసివేయాలి. Revenue accounts లో కూడా water rate అన్నారు. కాని water rent అనలేదు. Land rent అన్నారు, house rent అన్నారు కాని ఈ drainage అనేదానికి rent అనికూడ నేను ఎక్కడా వినలేదు. ఏ legislatve measure లో కూడా rent అనేమాట ఎవరూ ఉపయోగించలేదు. ఈరోజున objects and reasons అనే దాంట్లో rent అనేది ఉపయోగించారు. ఆ rent అనేమాట తీసివేసి licence అనేమాట ఉపయోగిస్తే బాగుంటుంది. ఈ drainage schemes అన్నీ పూర్తిఅయినతరువాత additional గా ఈ fees ను వసూలుచేయాలి. అదితప్పదు. కాబట్టి ఈ మార్పులతో ఈ commercial tax అనేదానిని మనముఅంతాకూడా ఆమోదించవలసినదే.

28th January 1956] Sri S. BRAHMAYYA:

అధ్యక్షా ! స్థానిక స్వపరిపాలనా శాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఈ సవరణ బిల్లును నేను బలపరుస్తున్నాను. మంత్రిగారి సవరణ బిల్లుకు సంబంధించిన విషయాలన్నీ కూడా సాకల్యంగా తెలియజేశారు. అయినప్పటికి ఈ శాసనసభ్యులు తామే కేవలము ప్రజలచేత ఎన్నుకోబడినవారమని, పురపాలకసంఘసభ్యులు ప్రజలచేత ఎన్నుకోబడనట్లుగా విమర్శించారు. రాష్ట్రము మొత్తముమీద శాసనసభ్యులకు ఎంతబాధ్యతవున్నదో, అంతకంటే ఎక్కువ బాధ్యత పురపాలక సంఘ సభ్యులకు వారివారి పురపాలక సంఘాల పైన వున్నదని వారు గ్రహించాలి. ఉదాహరణకు ఏలూరు పురపాలక సంఘము తీసుకోండి, ఈనాడు ప్రవేశపెట్టినటువంటి యీ సవరణబిల్లు విషయములు, ఏలూరు పురపాలక సంఘానికి ముఖ్యముగా వర్తిస్తాయి. ఈనాడు ఏలూరు పురపాలక సంఘం కమ్యూనిష్టుల చెప్పుచేతల్లోనే వున్నదని కమ్యూనిష్టు సోదరులు గుర్తుంచుకోవాలి. అందువల్ల ఏలూరులో వున్నటువంటి వారి సూచననే అవమానపరచినట్లుగా భావించుకోవలసిన అవసరము వున్నది. ఎందుచేతనంటే అసలు యీ బిల్లు ప్రవేశ పెట్టడములో ముఖ్య విషయములు రెండుఉన్నవి. ఒకటి విరాళాల విషయములో. రెండవది sewage rent విషయములో, అంటే ఏ పురపాలకసంఘములో అయితే ఈ drainage scheme అమలు పరచబడుతుందో దానిని అక్కడ మొదట rate payers దగ్గరనుంచి rent వసూలు చేయడానికి యీ రెండవ విషయము వర్తిస్తుందని మనము గుర్తించుకోవాలి. ఎవరు అయితే విరాళాలు ఇస్తారో వారికే house connections ఇవ్వడము, బీద ప్రజానీకానికి, విరాళాలు ఇవ్వలేనివారికి యివ్వడానికి వీల్లేకుండా ఈ బిల్లు వున్నదని సభ్యులు చెప్పారు. నిజమే. బీద ప్రజానీకము చాలా వుంటుంది. ఏలూరు జనాభా 87 వేలు వున్నది. అందులో 5 లేక 6 వేలమంది ధనికులు కావచ్చును. విరాళాలు ఇచ్చి house connections తీసుకోగలిగిన సమర్థులు కావచ్చును. శక్తిపరులు కావచ్చును. మిగతా ప్రజానీకానికి అందుబాటులో లేకుండా పోవచ్చును. ప్రతిఇంటికి ఒక్కొక్కపంపుఇవ్వాలని శాసనముచేసినట్లయితే వేసుకొనేస్థితిలో ఏ బీదప్రజానీకముకూడా లేదని గుర్తుంచుకోవాలి. ఎందుచేతనంటే ఒక్కొక్క house connection sanction చేసినప్పుడు అదివేయించుకోడానికి కనీసం 5 లేక 6 వందలు రూపాయిలు అయినా అవుతుంది. 250 అడుగుల వరకు main line నుంచి వారి ఇండ్లు దూరంగా వున్నట్లయితే పరికరాలకుగాని, మునిసిపాలిటీలకు కట్టవలసిన ఖర్చులకుగాని మిగతా ఏర్పాటులు చేసుకోడానికి తగినటువంటి labour కు గాని యిస్తే 500, 600 రూపాయిలు అవుతుంది. ఇంత డబ్బు ఖర్చుపెట్టి ఏ బీద ప్రజానీకముకూడా ఇంటిలో పంపులు పెట్టుకునే స్థితిలో లేదని, ఈ రెండు విషయములు సభ్యులు గుర్తుంచుకోవాలి. ఒకటి house connections, రెండవది public tap.

బీద ప్రజానీకానికి అందుబాటులో ఉండేటట్లుగా ఎక్కువగా public taps వేయించితిని అన్నారు, వేయించవలసిందే. అయితే వచ్చినవి వచ్చినట్లుగా అన్నీ public taps వేసినట్లైతే, house connections యివ్వడానికి వీలువుండదు కాబట్టి, technical persons, engineers అందరుకూడా మునిసిపాలిటీలో house connec-

tions ఎన్నియివ్వాలో, public taps ఎన్నియివ్వాలో, అవన్నీకూడ లెక్కలువేసి sanction చేస్తారు అనేవిషయము గుర్తుంచుకోవాలి. వీలైనంతవరకు అక్కడ వున్నటువంటి నీటి అవసరాన్ని, వసతినిబట్టి public taps ఇవ్వడము జరుగుతూనేవున్నది. ఒక్కొక్క furlong కు ఒక్కొక్క public tap వుండవచ్చు. అయితే, house connections వుండకూడదు అనడంలో అర్థంలేదు. ఈ house connections యిచ్చే సందర్భంలో కొన్ని మునిసిపాలిటీలు విరాళాలు వసూలుచేస్తూ వచ్చాయి. అందులో ఏలూరు మునిసిపాలిటీ, గుంటూరు మునిసిపాలిటీ, ఈ రెండిటిని గురించి నాకు తెలుసు. మొట్టమొదటలో ఏలూరు మునిసిపాలిటీ ఒక్కొక్క పంపునకు అయిదువందల రూపాయల చొప్పున వసూలుచేస్తూ వచ్చారు; అది కమ్యూనిస్టుల సూచనే అనండి. తరువాత కొన్నాళ్లు 250 రూపాయలచొప్పున వసూలు చేస్తూ వచ్చారు. ఇప్పుడు వందరూపాయలు మాత్రము వసూలుచేస్తూ వున్నారు. అంటే ఎక్కువ house connections చేసికో గలిగినటువంటివాళ్లు ముందుకు రావడంలేదు. అందుచేత, ఇంత చౌకగా, వంద రూపాయలకు ఒక పంపుచొప్పున ఇవ్వడం జరుగుతూ వున్నది. ఈ మధ్యన 150 పంపులు sanction అయ్యాయి. వాటినికూడ వందరూపాయల చొప్పునే ఇచ్చేటట్లు కౌన్సిల్ నిర్ణయముచేసింది. కౌన్సిల్ కుకూడా బాధ్యతవున్నది. స్థానిక పరిస్థితులను దృష్టిలో వుంచుకొని పంపులు ఏవిధంగా పంచాలో, అది మనకంటే వారికే బాగా తెలుసుననే విషయము గమనించాలి. ఇక్కడ మరొక విషయముకూడ చెప్పవలసియున్నది. ఈ విషయములో ఇదమిద్ధమని నిర్ణయించకపోతే, వారు ఇష్టమువచ్చినట్లు చేస్తారని అంటున్నారు. ఆ విధంగా ఇష్టమువచ్చినట్లు చేయుటకు వీలులేదు. అక్కడప్రజలు ఆందోళనచేస్తారు. ఆయా wards లో ఎన్నుకోబడిన Councillors కూడ బాధ్యతతో వ్యవహరిస్తారు. అందుచేతనే, ఏలూరులో house connection కు ఒక్కొక్క connection కు వంద రూపాయలు వసూలుచేయడం జరుగుతూవున్నది. అయితే ఒకే ward లో ఎక్కువ మంది ధనికులువుంటె, sanction అయిన పంపులన్నీ ఆ వార్డువారే తీసుకోవచ్చునని చెప్పవచ్చు. కాని అలాజరగకుండా, కౌన్సిల్ దూరదృష్టితో, 29 wards వుంటె, ward కు 4 చొప్పున తీసుకోవాలి అని సూచించింది. Ward లో ఎవరైతే ముందుగా డబ్బుయిస్తారో, దాన్నిబట్టి, ఆ ward councillor సూచించిన విధంగా ward కు నాలుగుచొప్పున ఇస్తారు. ఆ విధంగానే ఇస్తూవున్నారు. ఇంత దూరదృష్టితోను, విశాలమైన బుద్ధితోను ప్రతి Council కూడా వ్యవహరిస్తుంది. అందుచేత దీనికి ఎక్కువ అభ్యంతరం పెట్టవలసిన అవసరంలేదు.

రెండవది drainage scheme మీద sewage rentals వసూలు చేసేటటువంటి విధానంగురించి, ఈవిధంగా చేయకపోతే, బందరు మునిసిపాలిటీలో జరిగిన ఒక విషయాన్ని గురించి మంత్రిగారు చెప్పారు. ఈ సవరణ బిల్లులోకూడా అది వివరంగా వ్రాయబడి వున్నది. ఇప్పుడు ఏలూరు మునిసిపాలిటీకి ఎన్నో నెలలుక్రితం స్కీమ్ను sanction అయినప్పటికికూడ, అమలు పరచకుండా వున్నాము. ఒకప్పుడు 80 లక్షలకు,

28th January 1956] (Sri S. Brahmaayya)

40 లక్షలకు ఈ drainage scheme estimate అయివుండగా ఈనాడు 89 లక్షలు చిల్లర, scheme మొత్తానికి estimate అయి వున్నది. దానికి technical sanction అయి వున్నప్పటికికూడ దాన్ని అమలు జరుపలేకుండా వున్నాము. ఎందుచేతనంటే రేపు ఏ rate-payer అయినా మీరు ఏ Act ప్రకారంగా ఈ sewage rentals వసూలు చేస్తున్నారు అని కోర్టుకు వెళ్ళవచ్చు. అప్పుడు కోర్టువారు వారిపక్షమే తీర్పుచెప్పవచ్చు. ఈ విధంగా మునిసిపాలిటీ నిరంతరం దావాలతో నిండిపోతుంది. అందుచేతనే ఈ బిల్లు తీసుకరావలసిన అవసరం ఏర్పడింది. కనుక దీనిని అందరు ఆమోదించవలసినదని మనవి చేస్తున్నాను. ఈ సందర్భంలో, రమణయ్యనాయుడుగారు, ఈ విధంగా ఈ sewage rentals కు గాను ఈ బిల్లు ప్రతిపాదించి pass చేసినట్లయితే, రేపటినుంచే మునిసిపాలిటీలు దీనిని వసూలు చేయడం మొదలుపెడతాయని అన్నారు. కాని మునిసిపాలిటీలు ఆ విధంగా జేయడానికి councillors గాని, ప్రజలుగాని ఒప్పుకోరు. ఇద మిద్దంగా, ఈ drainage స్కీముకొరకే sewage rentals వసూలు చేయవలసిందని ఈ బిల్లులో స్పష్టంగా వున్నది. అంతేగాకుండా, ప్రతి మునిసిపాలిటీకిని, అటువంటి అధికారాన్నిగాని, అటువంటి అవకాశాన్నిగాని మనం ఇవ్వడంలేదు. ముఖ్యంగా, విశాఖపట్నం, ఏలూరు, బెజవాడ, ఈ మూడు మునిపిపాలిటీలలో drainage schemes ఉన్నాయి. దాన్ని అమలుపరచడానికి తగినంత డబ్బు చేకూర్చవలసిన అవసరమున్నది. దీనికి 89 లక్షల రూపాయిలు ఖర్చు అవుతుంది అంటె, దానికి ఇటువంటి rent వసూలు చేయకుండా, ఏలూరు మునిసిపాలిటీ ఏ విధంగా భరించగలుగుతుందో ఆలోచించండి. గవర్నమెంటు ఇచ్చేటటువంటి విరాళాలు కలుపుకొని, ఏలూరు మునిసిపాలిటీకి వచ్చే ఆదాయమంతా, 10 లక్షలో, 11 లక్షలో మాత్రమే అవుతుంది. అటువంటప్పుడు ఈ ఏలూరు మునిసిపాలిటీ, ఎనిమిది సంవత్సరములయొక్క ఆదాయాన్ని తీసుకొని ఈ drainage schemes కు పెట్టాలనా మీ ఉద్దేశ్యము? ఆ విధంగా జరిగేదికాదు. అందుచేతనే ఈ sewage rentals మొదలైనటువంటివి గల ఈ సవరణ బిల్లుయొక్క అవసరం ఏర్పడినది. కనుక మంత్రిగారు ప్రతిపాదించిన ఈ బిల్లును మనమంతా హృదయపూర్వకంగా ఆమోదించవలసి యున్నదని మీకు మనివి చేస్తున్నాను. ఈ బిల్లు గవర్నమెంటు చేస్తున్నదంటె, ఈ పన్ను కేవలం ప్రజలమీద రుద్దివేయాలనే వుద్దేశంతో కాదు. ఏదైన ఒకపని చేయవలెనని మనం తలపెట్టినప్పుడు దానికొరకు ఏదో ఒక విధంగా ప్రజలనుంచి వసూలు చే కపోతే, ఆ కార్యము మనంకూడా సాధించలేము. ఆ అవసరాన్నిబట్టి చేయవలసి యుంటుంది. ఈ విషయంలో అక్కడ వున్నటువంటి స్థానిక విషయాలలోకూడ అనుభవం గలిగినటువంటివారుకూడ దీనికి అభ్యంతరం చెప్పరు అని నమ్ముచున్నాను. ... దూరదృష్టితోనే ఇది చేయబడినది. కనుక ఈ బిల్లుకు ఏ సవరణలు ప్రతిపాది... సభ్యులు అందరు ఆమోదించవలసిందని మీ ద్వారా మనవి చేస్తూ సెలవు తీసుకొ ట ...ను.

Sri T. V. RAGHAVULU :

అధ్యక్షా, నేను ఈ సవరణ బిల్లు సందర్భంలో ఉపన్యాసము చేయాలని కోరతం

లేదు. కాని ఒక చిన్న సవరణమాత్రము ప్రభుత్వంనుంచి ఆశిస్తూ సూచిస్తున్నాను. ఒక బందరు మునిసిపాలిటీ వారికినీ, అక్కడవున్న సినిమా వారికినీ జరిగిన వ్యవహారాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సవరణ బిల్లు తీసుకురావలసి వచ్చిందని సూచిస్తారు. అందులో ఈ నీరు కేవలం commercial concerns కు ఇవ్వాలని అని మనము ఇప్పుడు వ్రాసు కొన్నంతమాత్రంచేతను ఇప్పుడు వేయబోయే పన్ను వల్లనో బాగా లేదా అని కోర్టువారు ఆలోచించవచ్చును. నీరును commercial purposes కు వాడితేనే, మనము ఈపన్ను charge చేసే అవకాశం వుంటుందా లేదా అనేది బాగా ఆలోచించవలసిందిగా నేను కోరుతున్నాను. commercial concerns కు నీరు సప్లయి చేయడం కాదు, commercial purposes కు నీరు వాడాలి అని ఆ విధంగా సవరణ చేయవలసి యుంటుందను కొంటాను. దీనిపైన వివరణ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

Sri P SUNDARAYYA:

అధ్యక్షా, మన స్థానికపరిపాలనా మంత్రిగారి అదృష్టమో, లేక మనదురదృష్టమో గాని, వారు యిటువంటి బిల్లులన్నీ తీసుకరావడం పరిపాటి అయిపోతున్నది. మధ్యాహ్నం ఒక ప్రశ్నకు సమాధానం చెపుతూ, "నేను స్థానిక స్వపరిపాలన మంత్రినేగాని ఈ నీటికి సంబంధించిన subject నా చేతిలో లేదు. శ్రీ కళా వెంకట్రావుగారి చేతిలో వున్నది. అందుచేత ఈకొళాయిలు ఎక్కడ పెట్టాలో, ఎక్కడ పెట్టకూడదో ఇది నా బాధ్యతగాదు, అది వారిబాధ్యత" అని అన్నారు.

The Hon. Sri A. B. NAGESWARA RAO:

ఆవిధంగా చెప్పలేదు. ఆ papers నా దగ్గిర లేవు అని చెప్పాను.

Sri P. SUNDARAYYA:

నీటి సప్లైసంగతి నాశాఖకు సంబంధించినది కాదు, అది Planning మంత్రిదని చెప్పారు. ఆ వుద్దేశ్యంతో చెప్పుతూ ఆ file నాదగ్గిర లేదని అన్నారు. ఆ file మీ దగ్గరకు రాకపోవచ్చు. నీటిసరఫరాకు సంబంధించింది కాబట్టి Planning మంత్రికి వెళ్లి వుండవచ్చు. వెళ్లినది మీకు తెలియకుండా వుండవచ్చు. దాన్నిగురించి ఇప్పుడు శాసన సభలో గోలచేసేటప్పటికి ఇద్దరుమంత్రులు ఆ file ను తిరగవేసి చూడవలసివచ్చింది. మేము ఒక సంవత్సరమునుంచీ చెప్పుతూనే వున్నాము. మీరు స్థానిక పరిపాలనశాఖ అంటూ Local Administration, Public Health ఇవిరెండు ఒక సెక్రటరీక్రింద ఒక Department క్రింద పెట్టి పరిపాలనసంగతి వచ్చేటప్పటికి ఈవిధంగా చీల్చడం ఏ మంత్రికికూడ తనయొక్క పరిపాలనాబాధ్యత సక్రమంగా నెరవేర్చుటకు సరియైనమార్గం కాదు అని Budget session నుంచి చెప్పుతూనే వున్నాము. కాని ఇదివరకు అత్యంత అవసరమైన పనులతో వుండి, దానినిగురించి మంత్రివర్గమువారు ఆలోచించలేదను కొంటాను.

28th January 1956]

The Hon Dr. B GOPALA REDDI

Public Health, 1937 నుంచి అక్కడేవున్నది. ఇప్పుడేకాదు.

Sri P. SUNDARAYYA:

ఇంకొక సూచనకూడ చేస్తున్నాను. స్థానిక పరిపాలనా శాఖకూడ వారికే అప్పజెప్పి, వీరికి ఇంకో శాఖయిస్తే ఈ గొడవలేకుండా పోతుందనుకొంటాను.

ఇక ఈ బిల్లుగురించి చెప్పవలసి వచ్చినపుడు, ఎక్కువనీటిని వుపయోగించేటటువంటి commercial companies కు గాని, commercial concerns కు గాని సినిమాలకుగాని, ఇటువంటివాటికి అదనంగా నీటినిఇచ్చి, ఎంతనీటిని వాడుకొంటున్నారో దాన్నిబట్టి అదనంగా రేటువేస్తే దానికేమి అభ్యంతరం లేదు.

కాని మన మునిసిపాలిటీలలో water supply meters ప్రతియింటికి, ప్రతి concern కు ఎంతవరకైనా వున్నవా అంటే, అవి యేమి లేవని చెప్పటానికికూడా అంగీకరించకతప్పదు. చాలా కొద్దివాటికిమాత్రమే అవి వున్నవి. ఆ వుండేవాటి విషయములోగూడా ఏదో ఉజ్జాయింపుగా tax వసూలు చేయడము తప్పితే actual గా ఎంతమటుకు నీరు వుపయోగించుకుంటున్నారో, అది correct గా calculate చేసి వసూలు చేస్తున్నట్లు కనబడదు. దీనికి కారణము యేమి అని అడిగితే, ఈ మీటర్లు మన ఇండియాలోనే తయారు కావడములేదు. అవి తయారు అయివచ్చినప్పుడు, వాటిని పెట్టుకుందాము, అవి వచ్చినప్పుడు ఆ మీటరు ప్రకారము చార్జి వసూలు చేసుకుందాము అని జవాబు వస్తున్నది. అందువల్ల commercial concerns కు గాని, లేకపోతే, residential quarters కు గాని, లేక యితర concerns కు గాని ఎక్కువగా water supply చేసేటట్లయితే, అప్పుడు వాటి విషయములో water-rate ఎక్కువగా వేయవచ్చు. పోనీ, residential quarters కు సంవత్సరానికి పదిరూపాయిలు water tax వేస్తే, commercial concerns కు వగైరాలకు, సంవత్సరము ఒకటింటికి నూరు రూపాయిలు వేయవచ్చు. అయితే, యీనీరు వాళ్ళు ఎంతవరకు వుపయోగించుకుంటున్నారో చూచి దాన్నిబట్టి జనాభా ఏదైనా చెల్లిస్తున్నారా అంటే, అదేమి లేదనే చెప్పవలసి వున్నది. ఇది ఎంతవరకు సాధ్యము, ఎంతవరకు అసాధ్యము అనేది చూడాలి. సాధ్యమైనంతమటుకు వసూలు చేస్తాము అంటే, అందుకు మాకు అభ్యంతరము యేమీ లేదు. కాని అన్నిటికంటె అభ్యంతరకరమైన విషయము యేమిటంటే, యిప్పుడు మన కాంగ్రెసు సభ్యులు మాట్లాడిన దాన్నిబట్టిచూస్తే, contribution యిచ్చినవారికే మ్యునిసిపాలిటీవారు pipe connections యిస్తారు అని చెప్పి యీనాడు బిల్లును తీసుకొని రావడము న్యాయముకాదు. ఇది ఏవిధంగాను సమర్థనీయము కాదు.

ఇంతకుముందుగానే మన మిత్రుడు శీర్ల బ్రహ్మయ్యగారు ఏలూరుమునిసిపాలిటీని గురించి ఎంతో బ్రహ్మాండంగా చెప్పారు. ఆ మునిసిపాలిటీకి వారు చైర్మనుగా నున్నప్పుడు

వారియొక్క అనుభవాలను గురించి చెప్పారు. వారు మొదట్లో కొన్నింటికి 500 రూపాయిల రేటు మొదలుపెట్టామనిన్నీ, తరువాత గాన్ని 250 రూపాయలకు తగ్గించామనిన్నీ, దాన్ని ఇంకా రానురాను నూరు రూపాయిలగాకా తగ్గించామనిన్నీ చెప్పారు. ఈ విధంగా తగ్గించటానికి కారణము యేమిటి? అని అడిగితే, యీ నూరు రూపాయిల రేటుగూడా యివ్వటానికి తయారై, నీళ్ళు వుపయోగించుకొనేవారు లేరని చెప్పారు. ఈ విషయము నిజమే. వారికి pipe connection యివ్వకుండా, connection పెట్టించుకోండి అని చెప్పినట్లయితే, ప్రయోజనము యేమిటి? అసలు ఆంధ్ర మునిసిపాలిటీలలో ఎక్కడైనా pipe connections పెట్టారా, లేదా అనే విషయానికి తరువాత వస్తాను. ఈనాడు మునిసిపాలిటీలలో నివసిస్తున్న జనాభాకు గాను public fountains ఎన్ని పెట్టారు చెప్పండి? నీటిని సరఫరా చేయుటానికి water works ఏ ఏ మునిసిపాలిటీలకు ఉన్నవి? ఇప్పటికి రెండు సంవత్సరాల క్రిందట ఏలూరు కాలువ కొంచెం త్వరగా ఎండిపోయినందున, అక్కడ మునిసిపాలిటీవారు చేసిన ఆర్భాటము ఏమిటో మనకందరకూ తెలియక పోలేదు. అప్పుడు మునిసిపాలిటీలో నివసించే జనాభా శుభ్రమైన నీరు త్రాగటానికే లేకపోయింది. ఇదే విధముగా ఏ మునిసిపాలిటీలోగూడా శుభ్రమైన నీరు త్రాగేవసతులు లేనేలేవు. ఉన్నవసతులు అయినా ఏవిధంగా కలుగజేయాలి అనే సంగతిని గురించి తరువాత చెబుతాను. ప్రస్తుతము ప్రభుత్వం అవలంబించబోయే విధానమునుబట్టి చూస్తే, డబ్బు యిచ్చిన వారికే నీటి వసతులు కలుగజేస్తాము, డబ్బు యివ్వనివారి సంగతి తరువాత చూస్తామని చెప్పడం, ఇది చాలా దారుణమైన విషయము. దీన్నిబట్టిచూస్తే, బెజవాడలో filter tanks ఎక్కువగా కట్టించవలసిన అవసరము కలుగుతుంది. ఇప్పుడు వున్న mains కూడ మార్చవలసి వుంటుంది. అవి చేయవలసివచ్చేటప్పటికి, ఎంతడబ్బు ఖర్చుచేయవలసి వుంటుందో కూడ ఆలోచించండి. చివరకు యీస్కీమువల్ల జరగబోయేది యేమిటంటే, వున్న వసతులు చాలవు; డబ్బు యిచ్చినవారికి పంపులు పెట్టించి నీరు సప్లయిచేయటానికి, నీరు ఉండదు, filter tanks సరిపోవు. చివరకు కంట్రిబ్యూషను యిచ్చిన వారి ఒత్తిడి పడలేక వుండేనీరు చాలక, ఏదోవిధంగా అన్నిరకాల నీరు కలిపి పంపుచేయడం సంభవిస్తుంది. ఇటువంటి స్కీము, ప్రభుత్వాన్ని కోరడం ప్రభుత్వం శాంక్షను చేయడం జరగబోతుంది. చిట్టచివరకు యీ మునిసిపాలిటీల సౌభాగ్యం యేరకం క్రిందకు వచ్చిందంటే — ఢిల్లీలో ఉన్న కేంద్ర ప్రభుత్వం మనకు ఒక మార్గం చూపించింది. జమునానదిలో ఒక పెద్ద ప్రవాహం వచ్చిందట. అది మామూలు దారిన పోకుండా యింకొకమార్గం ప్రవేశించిందట. అది ఢిల్లీలో పంపింగుస్టేషనుకు రెండువందల గజాలదూరములో వున్నది. ఢిల్లీమునిసిపాలిటీలో గలీజు నీరు పారేటటువంటి కాలువను జమునానదిలో కలిపారు. జమునానదిలోకి యీ నీరు పంపింగు చేయబడింది. ఆ నీరుత్రాగేటప్పటికి నాకు జాండీసుజబ్బు వచ్చింది. అదేమాదిరిగా దేశము అంతటాగూడ ప్రవేశించి వ్యాపించింది. దురదృష్టవశాత్తు పోయిన నవంబరు ఒక

28th January 1956] (Sri P. Sundarayya)

టవ తేదినుంచి 18 వ తేదీవరకు నేను ఢిల్లీలో వుండడమువల్ల నాకు ఆ జాండీసు రావటము జరిగింది. ఢిల్లీకి వెళ్ళకుండా వుండగలము గాని, మా నియోజకపు వర్గములో వున్న గ్రామాలకు మేము పోకుండా ఎట్లా వూరుకోగలము? ప్రతి మునిసిపాలిటీలోను కావలసిన నీరు, దానికి వసతులు వున్నప్పుడు, ఎవరైతే కంట్రిబ్యూషను యిస్తారో, వారికి ఆ నీటి వసతులు ముందుగా కల్పిస్తామని మునిసిపాలిటీవారు చెప్పడం, దానికి ప్రభుత్వం అవకాశం కలిగించడము కనబడుతున్నది. ఇదివరకు ఏ మునిసిపాలిటీకి అయినా ఎవరైనా contributions యిచ్చి వున్నట్లయితే, అవి తిరిగి యిచ్చివేయండి, అని ప్రభుత్వము ఆ మునిసిపాలిటీకి చెప్పకపోగా, విరాళాలు తీసుకోండి అని ప్రభుత్వమే మునిసిపాలిటీలను ప్రోత్సహించడము చాలా దారుణమైన విషయముగా కనబడుచున్నది. కంట్రిబ్యూషను అనే పేరుతో ధనవంతులకు సహాయము చేయడము, పేదవాళ్ళకు వసతులు కలిగించకపోవడము, యిటువంటి పద్ధతిని ప్రభుత్వము ప్రోత్సాహిస్తూ చట్టబద్ధము చేయడం చాలా దారుణము అయిన విషయము అని చెప్పకతప్పదు. ఈ ప్రభుత్వము పేదవాళ్ళకు చేసే సహాయము యేమిటి? ధనవంతులకు సహాయం చేయడం, పేదవాళ్ళ నోరు కొట్టడముగా కనబడుతున్నది. ఇదివరకు యిచ్చిన connectins కూడ మానివేసి ధనవంతుల యిళ్ళలోకి త్రిప్పమని చెప్పడము మంచిదికాదు. వీలు అయినంతవరకు దగ్గరదగ్గర ఒక్కొక్క పైపు వంతునో, లేకపోతే ఏ ఇరవై, ముప్పై యిళ్ళకు ఒకపైపు వంతునో సప్లయి చేయవలెనేగాని, అసలు వున్నవే తీసివేయమనడం మంచి పద్ధతి అని ఎవరూగూడ చెప్పరు. ఫర్లాంగుకు ఒకపైపు పెట్టించండని శీర్ల బ్రహ్మయ్యగారు ఎంతో గొప్పగా చెప్పారు. ఫర్లాంగేకాదు, మైలుకు ఒకపైపు చొప్పున పెట్టించండి. ప్రజలు యింకా సంతోషిస్తారు. ఇప్పుడు యిక్కడ కర్నూలు మునిసిపాలిటీలో జరిగేదియేమిటి? నీళ్ళు రాక రబ్బరు గొట్టాలుపెట్టి వూదుకొని నీరు తీసుకొంటూ కష్టపడుతున్నారు. కొన్నికొన్ని చోట్లలో బహుశ level చాలక కాబోలు, రబ్బరు గొట్టాలు వుపయోగించవలసివస్తున్నది. ముఖ్యంగా ఎండాకాలములో ఒక్కొకచోట నూరు, రెండునూర్ల బిందెలదాకా వరుసనపెట్టి, ఆ నీరు వచ్చేదాకా నిరీక్షించుచూ కూర్చుంటారు. ఇంత కష్టపడినను, చివరకు దెబ్బలాట లేనిదే, నీరు తీసుకొని పోలేకపోతున్నారు. ఆఖరుకు పోలీసుస్టేషనులకు పోవటంకూడ జరుగుతున్నది. ప్రజలకు యీ ప్రభుత్వము చేయబోయే సహాయము యేమిటి? ఫర్లాంగుకు ఒక పంపు పెట్టాము అని తృప్తి పడితేకాదు. వాళ్ళకు దెబ్బలాటలేకుండా అందరికీ నీరు సరిగా అందుతున్నదా లేదా అనేది చూడాలి. కాకపోతే యింకా దగ్గరగా పెట్టించండి. ఏ 10, 15 యిళ్లకో, లేకపోతే ఏ 20, 30 యిళ్ళకో ఒకటి సప్లయి చేయండి. అదీ చాలకపోతే యింకొకటి పెట్టించండి. ఇటువంటి పద్ధతిలో ప్రజలకు నీటి సౌకర్యాలు కలుగజేయకుండా, ముందు ధనవంతులకే సహాయము చేస్తాము, డబ్బుకట్టినవారికే సహాయము అని చెప్పడం, యిది ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. ప్రభుత్వము ఏపని చేసినా, ప్రజోపయోగకరమైన పనులు చేసి ప్రజలను మెప్పించాలి గాని ప్రభుత్వం ఒకరికి సహాయము చేసేది, యింకొకరికి చేయకపోయేది, యిటువంటి పద్ధతి నేను ఎక్కడను. ఏ ప్రభుత్వములోను చూడలేదు. ఇదంతా చూస్తే, డబ్బువుండేవారికే యిది ఒక క్రిందకు సంస్థమార్చటానికి చేసేప్రయత్నముగా కనబడు

[28th January 1956 (Sri P. Sundarayya)

తున్నది. ప్రజలందరికి వుపయోగించే బిల్లు ఏదైనా ఒక సమగ్రమైన బిల్లు తెస్తే, అందరు సంతోషిస్తారు. ఇప్పటికి ఏ మునిసిపాలిటీ చూచినా, నీటి యిబ్బందిలేని మునిసిపాలిటీ లేనేలేదు. ఎండాకాలములో నీరుఅందని మునిసిపాలిటీలు ఎన్నోవున్నవి. ఎన్నోచోట్ల లారీలలో తెప్పించి యిస్తున్నారు. Public కోసం, public pipes ఎక్కువగా పెట్టేది పోనిచ్చి, డబ్బుయిచ్చినవారికే ముందియిస్తాము అని చెప్పటం న్యాయంకాదు. డబ్బు వున్నవారికే పంపులుయిస్తామని ఈ బిల్లులో రాకపోయినా, ఒక వేళ యీ బిల్లు ప్యాసు చేసినా, చేయకపోయినా, భాగ్యవంతులు అయినవారు ఏ మునిసిపల్ కౌన్సిలరునో పట్టుకుంటే పంపులు ఏలాగో యిచ్చేటట్లు చేసుకుంటారు, అటువంటప్పుడు డబ్బు వసూలు చేస్తేమటుకు తప్పేమిటి అని కొంతమంది అడుగుతున్నారు. అంటే యిదివరకు దొంగతనముగా పైపు connections తీసుకున్నారు, యిప్పుడు publicగా తీసుకుంటారు. ఈ విధంగా వారియొక్క actions legalise చేసుకోవటము అన్నమాట. ప్రభుత్వము దానికి తోడ్పడుతున్నది. ఇదేగనుక ప్రభుత్వముయొక్క ఉద్దేశ్యమే అయితే, యిది ఎంతవరకు న్యాయమో ఆలోచించండి. ఈ విధానం ప్రజలకు ఏ విధంగా వుపయోగిస్తుందో ఆలోచించండి. ధనవంతులకే pipe connections యివ్వండి private connections ఆపుజేసి, ధనవంతులకు pipe connections యివ్వటానికి priority యివ్వండి అనే విధానానికి అనుగుణముగా బిల్లుతెచ్చేబదులు, ప్రజలందరికీగూడ వుపయోగించేబిల్లు ఎందుకు తీసుకొని రాకూడదు?

ఇంతేకాకుండా కంట్రిబ్యూషనులు ముందుయిస్తే, వారికి ముందు priority యివ్వడం, అదిగాక వారికి తక్కువ రేటులో నీటి ఛార్జి చేయడం జరుగుతున్నది. దీన్ని బట్టి వారు యిచ్చినసొమ్ము వారికి యీ తక్కువరేటు మూలముగా, వారి డబ్బు వారికి reimburse చేసినట్లవుతుంది. ఈ విధంగాచేస్తే వారి పెట్టుబడి వారికి చెందిపోతుంది. నీరుకూడా తక్కువ ఛార్జీలో సప్లయి కావడం జరుగుతుంది. అంటే ధనవంతులయిన వారికి రెండువిధాలుగా లాభం చేకూరుస్తున్నారన్నమాట. ఇదంతా చేసేబదులు ఎక్కడ బడితే అక్కడ ఎక్కువగా పబ్లిక fountains, pipes పెట్టించండి. ధనవంతులైనవారు డబ్బు యిచ్చి యిళ్లకు నీరు తెప్పించుకుంటారు. ఆవిధంగాచేస్తే ప్రజలనుగూడ సహాయము చేసినట్లవుతుంది. అందరికి సమానంగా నీరు అందజేయవచ్చునుగదా! ధనవంతులైన వారు రెండుమూడు బిందెలు డబ్బుయిచ్చి తెప్పించుకోవచ్చునుగదా! అట్లా చేయకుండా యీ విధంగా కంట్రిబ్యూషను అనే పేరుతో ముందుగాయిచ్చి, ఒక్కొక్కయింటిలో 10 పంపులు, 15 పంపులు, ఎవరికి ఎన్నికావలసివుంటే అన్నిపంపులు పెట్టించుకోటానికి యిది ఒక మార్గముగా కనబడుతున్నది. Public fountains కూడా పెట్టుతామని అంటున్నారు. దీనికి దామాషా ఏదైనావున్నదా? పదియిళ్లకు, 20 యిళ్లకు ఒక్కొక్కటియని ఏదైనా దామాషాప్రకారము కట్టిస్తారా? లేదా జనాభానుబట్టి అందరికీ నీరు సరఫరా అయ్యేటట్లుచూస్తే మంచిదే. ముందు జనాభాకు అందరికి త్రాగటానికి నీరులేకుండా అవస్థలు పడుతూంటే, ప్రజలకు ముందుసౌకర్యములు కలుగజేయవలసిందిపోయి, private connections ఆపుజేసి, ధనవంతులు ఎవరైతే ముందుడబ్బు యిస్తారో, వారికిముందే

priority యివ్వండి అని చెప్పేపద్ధతి ఏ ప్రభుత్వం అవలంభిస్తుంది? ఈ విధంగా ఎందుకు చేయవలసివచ్చింది? అయితే యీడబ్బు ఎక్కడనుంచి వస్తుందంటారు? ప్రభుత్వానికి డబ్బులేదని చెపుతూ ప్రజలకు చేయవలసిన ప్రతిపనికి డబ్బుయిస్తే చేస్తాము, లేకపోతే లేదుఅంటే, అంతడబ్బు ఎక్కడనుంచి వస్తుంది? ప్రజలదగ్గర ప్రభుత్వం కోరినంతడబ్బు వుండవద్దా? డబ్బుకావాలంటే, మునిసిపాలటీలో కట్టిన పెద్దపెద్ద భవనాలు గలవారిమీద హెచ్చుగా పన్నువేయండి, ఆ విధంగా చేయకుండా గుడిసెలమీద ప్రభుత్వం జోరుగా సాగించడం కనబడుతున్నది. పేదవాళ్లుకు, ధనవంతులకు దామాషాగా వేయకుండా, పేదవాళ్లకంటే తక్కువగా పన్నువేసి వసూలుచేయడం న్యాయంకాదు. పెద్దపెద్ద భవనాలు గలవారిమీద యీ జోరుచూపించండి. ఎక్కువగా వసూలుచేసి ప్రజలకు సౌకర్యంచేయండి. అంతేగాని డబ్బుయిచ్చుకోలేని పేదవాళ్లుమీద పన్నువేయడం న్యాయంకాదు. ధనవంతులమీద పన్నువేయండి. కాలువగట్టుమీద గుడిసెలు ఉన్నాయిఅంటే, పైనుంచి Orders వస్తాయి ఖాళీచేయాలని. వేరేస్థలం చూపించాలంటే చూపించరు. చూపించినా 0–6–0 వసూలు చేసేదానికి 4–8–0 వసూలు చేస్తారు. కా నిరసీదుమాత్రం ఇవ్వరు.

The Hon. Dr B. GOPALA REDDI.

ఏ చట్టం క్రిందని?

Sri P. SUNDARAYYA.

మీరు ఇచ్చిన బలం క్రింద. చట్టాలుక్రింద చేసేది చాలా తక్కువ. చట్టాలు అంటే కొన్ని చిక్కులు ఉన్నాయి. ఇస్తావా 4–8–0 ఇయ్యి; లేకపోతే ఇల్లు పీకుతాం అంటే ఏమిచేస్తారు? ఏదో, గుడిసె వేసుకొని బ్రతుకుతుంటారు. 4–8–0 ఇచ్చినట్లు చూపెట్టరు. రసీదు ఇవ్వాలంటే ఇవ్వరు రసీదు ఇవ్వకుండా మరునాడే మరొకరు వచ్చి పీకేస్తారు. మంత్రివర్గం అని కాదు; మంత్రివర్గంలో ఏ ఒక్కరు అని కాదు—మొత్తం ప్రభుత్వ యంత్రాంగం వాళ్లమీద దొర్లి పోతూనే ఉంటుంది. ప్రక్కన ఉండే భవనం విషయంలో—రు 80 లు tax వసూలుచేసేచోట రు 10, 20 లు మాత్రమే వసూలుచేస్తారు. నీటి సౌకర్యాలుగురించి పట్టించుకోకుండాఉండే పరిస్థితులు ఉన్నాయి. ఇంతకాలమూ ప్రజల సౌకర్యాలను ప్రక్కకు తోసివేస్తూ, ధనవంతులకు సౌకర్యాలు కలిగించడానికి మార్గంచూస్తూ, ఈ బిల్లును తీసుకురావడం ఏరీతిగా ప్రజాస్వామికం అనిపించుకుంటుంది. మురుగునీటి సౌకర్యాలను గురించి rent అనే పేరుతో క్రొత్తగా వసూలుచేయడానికి ఉపయోగించుకుంటున్నాము అంటున్నారు. ఇందుకు కావలిసిన పన్నువిషయంలో ఇంటిమీదపన్ను వేయవచ్చును. ఇల్లుకట్టడానికి sanction చేయడానికి పూర్వమే ఇంటిచుట్టూ మురుగు పోవడానికి కావలసిన కాలువను ఇంటి యజమాని కట్టితీరాలని, అదిజరిగే వరకూ ఇల్లు కట్టకూడదని బిల్లు తీసుకురావచ్చు.

The Hon Sri A. B. NAGESWARA RAO:

మీరే అంటారు అభ్యంతర పెడుతున్నారని.

Sri P. SUNDARAYYA: [28th January 1956

500, 600 గజాలు స్థలంతీసుకుని ఇల్లుకట్టుకుంటే వాళ్లు ఉపయోగించే మురుగునీరు పోవడానికి ఇంటియజమాని కట్టాలనిఅంటే మేము ఎప్పుడూ వ్యతిరేకించలేదు; ఇప్పుడూ వ్యతిరేకించము. కాని ఆ రకంగా చేయడంలేదు. గుడిసెలమీద గుడిసెలు వేసుకొని మురుగు నీరు అందులోనికి వచ్చినపుడు గుడిసెలను లాగివేయడానికి మునిసిపాలిటీ చూస్తుంది. విజయవాడలో, ప్రతి మునిసిపాలిటీలోను ఇదే జరుగుతోంది. నెల్లూరులో కస్తూరిపేట మొదలైనచోట్ల ఈమధ్య కాలువలు త్రవ్వడం ప్రారంభించారు. సిమెంటు వేయడానికి ఎంతకాలం పడుతుందో తెలియదు. కాలువలు త్రవ్వించినవల్ల వచ్చినలాభం ఏమిటంటే మురుగుగుంటలు ఏర్పడినాయి. ఇప్పుడు నీళ్లునిలువనున్నా మురికిగుంటలుగా ఏర్పడినవి. మురుగునీరు బయటకుపోవడానికి వీలులేక అక్కడ filaria విపరీతంగా వ్యాపిస్తోంది. ఇటువంటి పరిస్థితులలో rent అంటున్నారు. Drainage tax, house tax సక్రమంగా వసూలు చేయకుండా పెద్దఇండ్లను వేయవలసినతీరుగా వేయకుండా దానినిమాత్రం వేస్తు న్నారు. ధనవంతులసౌకర్యంకోసం మాత్రమే తీరుగా పన్నులు వేసుకొనడం ఏవిధంగాను న్యాయంకాదు. ఎక్కువడబ్బు వున్నవారిమీద ఎక్కువపన్ను వేస్తే మాకు ఏమి అభ్యంత రంలేదు. ప్రజలకు లాభంలేకుండా కేవలం ధనవంతులకుమాత్రమే ఉపయోగపడే ప్లానును వ్యతిరేకించక తప్పదు. ఈ విషయాన్ని గురించి మంత్రిగారు మరొకపర్యాయం జాగ్రత్తగా ఆలోచించాలని కోరుతున్నారు. బిల్లు అసలు ఉద్దేశానికి ఏమీ సంబంధంలేదు. ఈ Clause ను బిల్లులోనుంచి తీసివేస్తే బాగుంటుంది. రహస్యంగా జరుగుతున్నాయం టారా, దానిని ఆపుజేయండి. బహిరంగంగా ఈ రకమైనచట్టం తీసుకురావటంమాత్రం బాగుండదని, దానిని తీసివేయాలని కోరుతున్నాను.

The Hon. Sri A. B. NAGESWARA RAO:

అధ్యక్షా ! ప్రథమములో గౌరవసభ్యులకు వినయపూర్వకముగా మనవిచేసేది యేమిటంటే, కూర్మయ్యగారు మాట్లాడుతూ యిదంతా ప్రభుత్వము ఏదో ఒక కుట్రగా చేస్తున్నారని అన్నారు. వారు అవిధంగా ఎందుకు అన్నారో అర్థముకాలేదు. ఇందులో కుట్ర యేమాత్రములేదు. పబ్లికుగానే ఇది శాసనసభ్యులముందుకు తేబడింది. బందరులో ఏదో ఒక సినిమాహాలుకోసము యీ amendment తెచ్చారా అని అన్నారు. అది సరికాదు. యాక్టులోని సెక్షనుయొక్క languageని బట్టి హైకోర్టువారు చట్టముతీర్పు యిచ్చారు. ఆక్టులోవున్న సెక్షనులో domestic అనే మాటవున్నది. అది సినిమాకు కూడా apply అవుతుందని అన్నారు. మూడవక్లాజుక్రింద యిచ్చిన explanation సరిగా వుండకపోయినందున ఆ సెక్షనును యిప్పుడు amend చేయడము కొరకు ఈ బిల్లు తీసుకొనిరాబడింది. తరువాత రంగనాథ ముదలియార్ గారు మాట్లాడుతూ, ఈ హైకోర్టు జడ్జిమెంటు, ఒకజడ్జిగారుయిచ్చినతీర్పా? లేక Full Benchయిచ్చినతీర్పా? అని అన్నారు. ఈ జడ్జిమెంటు ఒక జడ్జీగారు యిచ్చినదే. అదీగూడ పి. సత్యనారాయణగారు జడ్జిగా కూర్చుని యిచ్చారు. ఆ జడ్జిమెంటు 30 పేజీలువున్నది. తరువాత మునిసిపల్ కౌన్సి లుకు capital expenditure ఎక్కువగా అవుతున్నదని అన్నారు. (Interruption) కౌన్సిలుప్ప డబ్బువసూలు చేసేటప్పుడు "domestic" అని "non-domestic" అనే

SRI A. B. NAGESWARA RAO,

basis మీద వసూలు చేస్తున్నారు. Non-domestic basis మీద డబ్బు ఎక్కువగా వసూలు చేస్తున్నారు. "Domestic" basis మీద తక్కువ వసూలు చేస్తున్నారు. ఈ విషయములో కూడ ప్రతి యింటికి meter అనేది వుండదు. ఎందుకు పెట్టలేదని సుందరయ్యగారు అడిగారు. దీనికి కారణము చెబుతాను. ఇందులో రెండు రకాల systems వున్నవి. Tap-rate system అని, metre system అని, రెండురకాలు వున్నవి. Residential quarters కు tap-rate system మీద వసూలు చేస్తారు. ఇక commercial concerns అంటే, coffee hotels, hotels; ice parlours, godowns వగైరాలకు commercial basis మీద, అంటే non domistic system మీద వసూలు చేస్తారు Residential quarters కు సాధారణముగా, తక్కువగా జనాభావుండి, అద్దెలవాళ్లు, భాగాలుతక్కువగావుండి, tenants ఎక్కువమంది కాకుండావుంటే, tap-rate system ప్రకారము తక్కువగావసూలుచేస్తారు. Commercial concerns కు అంటే, పైన చెప్పినవాటికి, ఎక్కువగా నీరు ఖర్చు అవుతుంది కాబట్టి, ఎక్కువడబ్బు వసూలుచేస్తారు. అంటే యిన్నివేల గాలనుల నీటికి యింతరేటు అని నిర్ణయించి ఆ basis మీద వసూలుచేస్తారు.

ఇప్పుడు ఉన్న చట్టంలో ఉపయోగించిన 'domestic' అనే పదముయొక్క నిర్వచనం క్రింద సినీమాలు కూడ వస్తాయని తీర్పువచ్చింది కనుక ఈ సవరణ తీసుకు రాబడిందని మాత్రం మనవి చేస్తున్నాను.

ప్రగడకోటయ్యగారుమాట్లాడుతూ పురపాలక సంఘాలు సక్రమంగా నడవటం లేదని అన్నారు. మనం 196 మంది శాసనసభ్యులు ఎలా అయితే ప్రజాప్రతినిధులమని చెప్పుకొంటున్నామో Council లో 30 మందో, 32 మందో 24 మందో ప్రజాప్రతినిధులని మాత్రమే మనవి చేస్తున్నాను. మనం ఎలా అయితే ప్రజల తరఫున ఏ ఏ నియోజకవర్గాలను represent చేస్తున్నామో ఆ పట్టణాలలోకూడా పురపాలక సంఘంలో ఆప్రజలను వారుకూడ represent చేస్తున్నారు. సక్రమంగా నడుస్తాయనే భావంతో తీసుకురాబడింది. కాని వారు దీనినిదుర్వినియోగం చేస్తారని మాత్రం కాదు. దీని intention మాత్రంచాలా మంచిదని నా అభిప్రాయం. తరువాత capital expenditure కోసమే యిది ear-mark చేయబడుతుంది కాని యీ డబ్బు తీసుకు వెళ్ళి యింకోదానిమీద ఖర్చు పెట్టడానికి వీలులేదు. సుందరయ్యగారు మాట్లాడుతూ దానికోసం వసూలు చేసే పన్ను యితరత్రా వసూలు చేయకూడదన్నారు. వారికి నేను మనవి చేసేదేమిటంటే water and drainage కు ear-mark అయినది. దానికి తప్ప యింకోదానికి వాడడానికి వల్లకాదని వారికి నేను మనవిచేస్తున్నాను అసలు fundamental principle ఏమిటంటే public fountains కు sufficient supply of water ఉన్నతరువాతే house service connections కు యిస్తారు దానికి దీనికి మనరాష్ట్రంలో Sanitary Engineers ఉన్నారు. ఏదయినా house service connection కావాలంటే Council తీర్మానంచేసి Sanitary Engineer గారికి పంపిస్తే అక్కడున్న pressure ఎంతుంది, water supply ఎంతుంది, అనేసంగతి సందర్భాలన్నీ చూసిన తరువాత ప్రభుత్వంవారికిచ్చిన ఉత్తర

SRI A. B. NAGESWARA RAO

వులనుబట్టి service connection యివ్వాలో లేదో తేలుస్తాను. Service connection యీ public fountainsలో తక్కువున్న పేదవాళ్ళందర్నీ ఏడిపించి ఏదో గొప్పవాళ్ళకోసం కట్టబెట్ట చూస్తున్నారని ఏదో నిందారోపణంగా మాట్లాడడం సమంజసంగా లేదు. పేదప్రజలదగ్గరవసూలు చేయలేం. కాబట్టి ధనికులదగ్గర ఎక్కువ డబ్బు వసూలుచేసి ఆ డబ్బుతో scheme లు అమలు పరచి ప్రజాసేవ చేయాలనే అభిప్రాయంతో యివ్వబడిందని మనవి చేస్తున్నాను.

దీంట్లో యిందాక చెప్పినమాట నిజమే. Water supply అనేది Planning Minister గారి చేతిలోవుంది. అది నాదగ్గరకు రాలేదు. Water supply వారి చేతిలో ఉన్నది. తరువాతతప్పకుండా public fountain గొప్పవాళ్ళున్నచోటవేస్తే అది న్యాయమే. అది తప్పకుండా యీ సభలో మనవి చేశాను కాబట్టి ఆ విషయం తప్పకుండా వెంకట్రావుగారితో మనవిచేసి చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సందేహించదని మనవి చేస్తున్నాను. తరువాత రమణయ్య గారు rent అనే word మంచిది కాదన్నారు. Rent అనేది మంచిదికాదంటే అది Act లో లేదు. It is not a part of the Act. అది objects and reasons లో యిచ్చిన మాటే గాని rent అనేది Act లో లేదని మనవిచేస్తున్నాను. తరువాత అసలు యీ contributions వ్యవహారం unjustifiable అన్నారు. Contribution వసూలుచేయడంవల్ల యిదివరకు 3 Councils వసూలుచేశాయి గుంటూరు Council, ఏలూరు Council అదోని Council ఈ మూడువసూలు చేశాయి. ప్రభుత్వాన్నడిగి వసూలు చేశారా అంటే, లేదు. ఆతురతతో scheme లు అమలు పరచడానికి వసూలుచేసినమాటనిజమే. ప్రస్తుతయీ amendment లో వాటినికూడ validate చేయడానికి ప్రభుత్వంప్రయత్నం చేస్తున్నది. Sewage Rentals యిప్పుడే ఎందుకు వసూలుచేస్తారు, ఎవరి దగ్గరనుంచి వసూలు చేస్తారు, అని ఒక ప్రశ్నవస్తుంది. Sewage rentals ఏ పట్టణాలలో అయితే drainage Scheme sanction అయినదో ఆ scheme అమలులోకి వచ్చినప్పుడే ఆ యింటి దగ్గరనుంచి connection యిచ్చినప్పుడే rent వసూలు కాబడుతుంది కాని రమణయ్యగారు చెప్పినట్లు ముందే తీసుకువెళ్ళి పెట్టడానికి ఏమీలేదు. Temples కు mutts కు ఉచితంగా యివ్వాలన్నారు. 83 వ Section లో యిలావున్నది.

"(1) The following buildings and lands shall be exempt from the property tax:—

(a) places set apart for public worship and either actually so used or used for no other purpose;

(b) choultries for the occupation of which no rent is charged and choultries the rent charged for the occupation of which is used exclusively for charitable purposes;

(c) buildings used for educational purposes including hostels, public buildings and places used for the charitable purpose

of sheltering the destitute or animals, and libraries and playgrounds which are open to the public;

(d) such ancient monuments protected under the Ancient Monuments Preservation Act, 1904, or parts thereof as are not used as residential quarters, or as public offices;

(e) charitable hospitals and dispensaries;

(f) such hospitals and dispensaries maintained by railway administrations as may from time to time be notified by the State Government;

(g) burial and burning grounds incuded in the book kept at the municipal office under section 281;

(h) building or lands belonging to the municipal council;"

అందుకని దేవాలయాలకు వచ్చినపుడు ఏదయినా డబ్బువసూలుచేసినా ఆధర్మ కార్యానికే ఉపయోగించేటట్లయితే వాటిన్నింటికీ ఉచితంగా యివ్వవచ్చునని వున్నది. తరువాత drainage tax గురించి యిలావున్నది.

" A water and drainage tax to provided for expenses connected with the construction, maintenance, repairs, extension or improvement of the water or drainage woroks heretofore provided or hereinafter provided. "

Sri P. NARASIMHAPPA RAO :

మంత్రిగారు అట్లా ఏదోచదువుతూవుంటే రాత్రి తొమ్మిది గంటలయిపోతుంది.

Mr. SPEAKER : We started work today at 12 o'clock, and the House has to sit for five hours i. e., till 6 o' clock, unless the House otherwise decides.

Sri PILLALAMARRI VENKATESWARLU: 5 గంటలకు ముగిద్దాం అని ఒక agreement కు వచ్చాము కనుక ఏదో ఆ agreement ను పాటిద్దాం.

The Hon: Sri A. B. NAGESWARA RAO : తరువాత చాలమంది సభ్యులు ఏమి చెప్పారంటే కాలువలు మున్సిపాలిటీవి వున్నవికదా యిండ్లనుంచి

మురుగు ఎందుకు వదలకూడదు దీనికి ఎందుకు sewage rentals అని అన్నారు. కాని ఇండ్లలోని మురుగునీరు బయటికి వదలడానికి వీలులేకుండా బిల్లులో ఒక Section వున్నది. 161 section లో ఇలావుంది—

"No person shall put or cause to be put any rubbish or filth into any public drain not intended for rubbish or filth or into any drain communicating with any public drain".

ఈ Section ప్రకారం sewage rentals అనేది drainage scheme వేసినప్పుడే అమలులోకి వస్తుంది. Sewage rentals 3 basis ల మీద వేస్తారు. (1) value of the buildings (2) number of taps in the house (3) monthly rent basis. వేసే option Municipal Councils కు యిచ్చారు. Contribution విషయములో ఎంత పుచ్చుకోవాలి అనేది నిర్ణయించడానికి మనం ఎలాగయితే ప్రజా ప్రతినిధులమో వారుకూడా అలానే కాబట్టి అదికూడా వారికే వదలేశారు. రెండూ ఎందుకు? యిందులో, priority reduction of taxes ఎందుకన్నారు! డబ్బున్న వాళ్ళదగ్గర వసూలుచేసి water supply scheme అనులుసగి టి ల ద్వారా పట్టణంలో ప్రజల సేవ చేద్దామనే ఉద్దేశముతో తయారు చేయబడింది. కాబట్టి ఈ బిల్లును ఏకగ్రీవంగా అంగీకరించవలసిందనీ దీంట్లో కుట్రలేదని ధనికులకు ఏదో అంటగట్టాలని ఉద్దేశం లేదనీ అంటున్నాను. ముఖ్యంగా ప్రస్తుతంవున్న సేవ ప్రమాణికానికి public fountains increase చేసి ప్రతి మనిషికి 20 gallons నీరు యివ్వడానికి ప్రయత్నం జరుగుచున్నది. డబ్బులేదు కనుకనే యీ section కు సవరణ తీసుకరాబడింది. కాబట్టి దయచేసి యీ section ని మీరంతా అంగీకరించమని ప్రార్థిస్తున్నాను.

Sri V. KURMAYYA: Sir on a point of personal explanation; కుట్ర అనే మాట నేను deliberate గా intentional గానే ఉపయోగించాను. ఎందు చేతనంటే యిక్కడ preference యివ్వాలి అనే దానిలో..............

Mr. SPEAKER: The hon. Member should not make a speech by way of personal explanation.

Sri V. KURMAYYA: Deliberate గానే ఉపయోగించాను. ఎందుకంటే preference డబ్బుయిచ్చినవాళ్ళకు ఇస్తున్నారు. General గా ఆ municipality లో [illegible] కోరకడంలేదు. ఇక public charitable institutions విషయములో Bezwada Girls Hostel 26 సంవత్సరాల క్రితం అర్జీ పెట్టినా అప్పటినుంచి water రాలేదు. జిల్లాబోర్డు ఎలెక్షన్లలో indirect franchise పెట్టినప్పటికే హరిజనులు power లోకి రాకుండ చేయాలనే intention తో ప్రభుత్వం చేస్తున్నదనే భావంతో నేను ఆ remark చేశాను.

(1) THE MADRAS DISTRICT MUNICIPALITIES (ANDHRA THIRD AMENDMENT) BILL 1956

Mr. SPEAKER · The question is:

" That the Madras District Municipalities (Andhra Amendment) Bill, 1956 be taken into consideration. "

The motion was carried.

Mr. SPEAKER : There are no amendments to the clauses and so I shall put them one by one to the vote of the House.

Sri PILLALAMARRI VENKATESWARLU : The mere fact that there are no amendments to the clauses does not mean that we agree to the clauses. It may be, that some of the clauses have to be opposed wholesale. So further consideration of the Bill may be taken up on Monday next.

The Hon. Sri A. B. NAGESWARA RAO : Since we are deleting the word 'domestic' in clause 2, majority of clauses deal only with consequential amendments and so the Bill may be discussed and finished even to-day as it may not take much time.

Sri PILLALAMARRI VENKATESWARLU : What about the 'contribution' clause?

Mr. SPEAKER : I shall leave all controversial clauses to be taken up on Monday and the other clauses may be finished to-day.

Sri PILLALAMARRI VENKATESWARLU : I have no objection.

Clause 2 was put and carried
Clause 3 was put and carried
Clause 4 was put and carried
Clause 5 was put and carried
Clause 6 was put and carried
(Clause 7 was left over to be taken up on Monday)
Clause 8 was put and carried
(Clause 9 was left over to be taken up on Monday)
Clause 10 was put and carried
Clause 11 was put and carried
Clause 12 was put and carried
Clause 13 was put and carried

(Clause 14 was left over to be taken up on Monday)

The House then adjourned to meet on Monday, the 30th January 1956 at 11 A. M.

APPENDIX

VIDE L. AQ. NO. 304 (STARRED) BY

Sri T. LAKSHMINARAYANA REDDY.

Monthly expenditure on the Social Welfare Centres working in East Godavari District.

(a) RAJANAGARAM:

August	1954	Rs.	61	8	0
September	1954	Rs.	91	6	3
October	1954	Rs.	110	1	9
November	1954	Rs.	132	15	0
December	1954	Rs.	130	0	0
January	1955	Rs.	50	0	0
February	1955	Rs.	100	0	0
March	1955	Rs.	92	0	0
June	1955	Rs.	52	0	0
	Total ...	Rs.	819	15	0

(b) BURUGUPUDI:

January	1955	Rs.	94	0	0
February	1955	Rs.	45	0	0
March	1955	Rs.	314	10	9
May	1955	Rs.	65	0	0
June	1955	Rs.	101	0	0
July	1955	Rs.	40	15	3
	Total ...	Rs.	660	10	0

(c) VEDULLAPALLE:

July	1955	Rs.	2	0	0

DOWLAISWARAM:

Decemder	1954	Rs.	82	6	0
April	1955	Rs.	109	14	9
May	1955	Rs.	110	7	6
June	1955	Rs.	280	1	0
July	1955	Rs.	35	8	0
	Total ...	Rs.	618	5	3

(e) RANGAMPETA :

May	1955	Rs.	360	9	3
June	1955	Rs.	240	7	9
July	1955	Rs.	103	0	0
	Total ...	Rs.	704	1	0

(f) GADARADA :

April	1955	Rs.	43	11	9
June	1955	Rs.	84	13	0
Ju[illegible]	1955	Rs.	125	15	9
	Total ...	Rs.	254	8	6

(g) PATATUNGAPADU :

June	[illegible]	Rs.	211	11	6
July	[illegible]		44	1[illegible]	[illegible]

Amounts spent [illegible]
[illegible]ers are as fo[illegible]

Jov[illegible]

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE.

1. Motor Vehicles-Rules-Motor Vehicles belonging to United Nations International Children Emergency fund-Exempt in from the payment of registration fee-Amendment to Rule 68 of Madras Motor Vehicles Rules, 1940-(G. O. Ms,. No 1665, Works and Transport, dated 16th August 1955).

2. Motor Vehicles-Bus MYA 1572 of Road Transport Department of Mysore Government carrying officials on temporary visit to Northern India, through the Andhra State - Exempted from the payment of tax-(Go. Ms. No 2313 Public works and Transport, dated 14th November 1955).

3. Motor Vehicles certain Vehicles used in connection with the Fourth Session of Sanskrit Viswaparishat at Tirupathi-Exemption from payment of tax - (G.O. M... 2, Public Works and Transport dated 14th November ...

4. Elections - Mun... Rs. Conduct of casual ... Local Administration, ... on of area- Con... limits (G.O...

March	1955	Rs.	
May	1955	Rs.	
June	1955	Rs.	
July	1955	Rs.	
		Rs.	
	Total ...	Rs.	66...

(c) VEDULLAPALLE :

July	1955	Rs.	2	0	0

DOWLAISWARAM :

Decemder	1954	Rs.	82	6	0
April	1955	Rs.	109	14	9
May	1955	Rs.	110	7	6
June	1955	Rs.	280	1	0
July	1955	Rs.	35	8	0
	Total ...	Rs.	618	5	3